వ్యవస్థాపకులు

**కీ||శే|| మునుగంటి శ్రీరామమూర్తి**

గౌరవ సంపాదకులు

**డా|| శ్రీమాన్ కొమాండూరి శేషాద్రి**

సంపాదకుడు

**మునుగంటి వెంకట్రావు**

62వ సంవత్సరపు ప్రచురణ

# గానకళ

సంగీత మాసపత్రిక

అంతర్జాతీయ సంగీత మాసపత్రిక


సంపుటి - 62 జులై, ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు - 2023 సంచిక - 2, 3, 4, 5
















62వ సంవత్సరపు ప్రచురణ

# గానకళ

అంతర్జాతీయ సంగీత మాసపత్రిక

30-1-29, రంగయ్యనాయుడువీధి, కాకినాడ - 533001, సెల్ : 9441488721

సహాయ సంపాదకులు

**శ్రీ వాసా గోపీనాధరావు**
విశ్రాంత ప్రిన్సిపాల్, సంగీత నృత్యకళాశాల, హైదరాబాద్

**శ్రీ కె.వి. బ్రహ్మానందం**
విశ్రాంతాచార్యులు, ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల, విజయవాడ

**శ్రీ మండలీక సీతారాఘవరావు**, చెన్నై

**శ్రీ జయంతి సత్యనారాయణ శాస్త్రి**, కాకినాడ

సంపుటి - 62 | జులై - అక్టోబరు - 2023 | సంచిక - 2 - 5

**సంపాదకవర్గం :**
శ్రీ ఆకెళ్ల మల్లికార్జునశర్మ
శ్రీ మల్లాది సూరిబాబు
శ్రీ పి.వి.ఎస్. శేషయ్యశాస్త్రి
డా॥ శ్రీమతి ద్వారం వి.జె.లక్ష్మి
డా॥ వైజర్సు బాలసుబ్రహ్మణ్యం
డా॥ ఎమ్. పురుషోత్తమాచార్య
శ్రీ కె.ఎస్.ఆర్. బాలకృష్ణ శాస్త్రి
శ్రీ జొన్నలగడ్డ సూర్య ఈశ్వర ప్రసాద్
శ్రీ విష్ణుభట్ల శ్రీరామ చంద్రమూర్తి
విజయనగరం కుమారి డి. వర్ధని
డా॥ ఆర్. మాధురి దేవి
శ్రీమతి బురిడి అనూరాధ పరుశురాం
శ్రీ ఎమ్. వి. సింహాచల శాస్త్రి భాగవతార్
శ్రీ ఇ.వి.కృష్ణమాచార్యులు

**సారథ్య సంఘం :**
శ్రీ ఎం.ఎస్. శ్రీనివాస్
శ్రీ ఎన్.వి. రమణ
శ్రీ బి. మారుతీ రఘురామ్
శ్రీ ఎమ్. అచ్యుత రామయ్య
డా॥ శ్రీమతి టి. సూర్యకాంతం
శ్రీమతి నూలి వెంకట లక్ష్మిదేవి, M.A.,M.A.,M.A.
శ్రీమతి వై. రమాప్రభ, M.A., (Music)
శ్రీమతి ఎస్. సుబ్బలక్ష్మి, M.A.,M.A.,M.A. (Music)
శ్రీమతి పి. రమాదేవి, హనుమకొండ
శ్రీమతి ప్రభల రాజేశ్వరి
శ్రీమతి ఎ. భారతీదేవి, గుంటూరు
శ్రీమతి ఎమ్.వై. శేషురాణి, గుంటూరు
కుమారి మండపాక నాగలక్ష్మి

## ఈ సంచికలో....


| | | | పేజీలలో |
|---|---|---|---|
| 1. | యోగ్యత - యోగం | - శ్రీ మల్లాది సూరిబాబు | 3 |
| 2. | ఎం.ఎల్.వి. అమ్మ... | - శ్రీ మోదుమూడి సుధాకర్ | 9 |
| 3. | పారుపల్లి వారి గజారోహణ మహోత్సవ వేడుక | - శ్రీ మోదుమూడి సుధాకర్ | 11 |
| 4. | శరశరసమరైకశూరా - కుంతలవరాళి | - శ్రీ ఆలమూరు విజయభాస్కర్ | 12 |
| 5. | భక్తి సంగీతాల వారధి - నారద విభూతి | - శ్రీమతి భాగవతులచంద్రికాశైలజ | 15 |
| 6. | నాదసుధార్ణవుడు | - శ్రీమతి దండిభొట్ల V. J. లక్ష్మి | 23 |
| 7. | BHARAT RATNA | | |
| | Pandit Ravi Shankar | - Cdr G. Sriramarao | 26 |
| | Lata Mangeshkar | | 29 |
| 8. | భారతీయ సంగీత శాస్త్రములు మానవ సమాజ కళ్యాణ సోపానాలు | - బూరుగడ్డ కందాళై బిందు | 32 |
| 9. | సంగీత సభల కార్యకలాపములు | - 'విహారి' | 36 |


## ముఖచిత్రం

1. శ్రీ కచ్ఛపీ కళాక్షేత్రం, శ్రీకాకుళంలో బిరుదు సన్మానాన్ని అందుకున్న మృదంగ విద్వాంసులు డా. వంకాయల వెంకటరమణమూర్తి.
2. 'సంగీత సేవారత్న' శ్రీ మోదుమూడి సుధాకర్ షష్ఠ్యబ్ధిపూర్తి సందర్భంగా విజయవాడలో సన్మానింపబడిన దృశ్యం.
3. విశాఖ మ్యూజిక్ ఎకాడమీ, విశాఖలో డా. నేదునూరి కృష్ణమూర్తి ఎండోమెంట్ అవార్డు పొందిన విదుషి శ్రీమతి లలితా చంద్రశేఖర్.
4. ప్రఖ్యాత డోలు విద్వాంసులు లయబ్రహ్మ శ్రీ భూసురపల్లి ఆదిశేషయ్య సంగీత పురస్కారం అందుకొన్న వాయలిన్ విద్వాంసులు ఆచార్య శ్రీ ద్వారం దుర్గా ప్రసాదరావు.
5. విశాఖ మ్యూజిక్ అకాడమీ, విశాఖ వారి నుండి భారతరత్న ఎం.ఎస్. సుబ్బులక్ష్మి ఎండోమెంట్ అవార్డు అందుకున్న విదుషి శ్రీమతి వసుధారవి.
6. గాయత్రీ మహిళా సంగీత సన్మండలి గుంటూరు వారి నుండి 'గాయత్రీ సంగీత విద్వన్మణి' బిరుదునందుకున్న శ్రీమతి ఈమని లలితా కృష్ణ.

Email : ganakalamagazine@yahoo.co.in కు కళాకారులు, సంస్థలు వార్తలు, ఫోటోలు పంపవచ్చు.

# యోగ్యత - యోగం



మల్లాది సూరిబాబు

పాటలు పాడే ప్రతిగాయకుడూ పాఠం చెప్పలేడు. సంగీతాధ్యాపకులందరూ మహా విద్వాంసులు కాకపోవచ్చు. కానీ సంగీతాభిరుచి తగ్గలేదు. గతంలో కంటే సంగీతం నేర్చుకోవాలనీ, పదిమందికీ పాట వినిపించాలనే కుతూహలం యువతరంలో ఈ వేళ బాగా పెరిగింది. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం, ప్రతిభను చాటే బహిరంగ వేదికలు, దృశ్యమాద్యమాలు విశృంఖలంగా పెరిగిపోవటమే కారణం. గతంలో యిది లేదు.

పాటలో నాణ్యతను పక్కనబెడితే, ఏదో విధంగా పాడించే ప్రయత్నంలో చాలామంది కృతకృత్యులౌతున్నారు.

యువతరంలో పిల్లలు, అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగ పరుచు కుంటున్నారు. పెద్ద పెద్ద విద్వాంసులను వినాలంటే ఒకప్పుడు రేడియోయే ఆధారం. అదికూడా కొన్ని నిర్దిష్ట సమయాల్లోనే వినాల్సి వచ్చేది. సంగీత కచేరీ ఎప్పుడూ అపురూపమే. సభలూ తక్కువే. రేడియోలో దక్షిణ ప్రాంత సంగీత సభలనీ, అఖిల భారత జాతీయ సంగీత కార్యక్రమాలనీ ప్రసారమవుతూండేవి. యిప్పుడు రేడియో స్థానంలో టి.వి. చానెళ్ళు బయలుదేరాయి. కావలసినవీ, అవసరంలేనివీ కూడా బలవంతంగా చూడవలసి వస్తోంది. 1960 ప్రాంతంలో రేడియో యింట్లో ఉండటమే ఓ పెద్ద విశేషం. మానాన్న గారికి, రోజూ సంగీత కచేరీలు వినాలని ఉండేది. కానీ రేడియో కొనే స్థితి లేదు. పక్కింట్లో రేడియో మ్రోగుతూండేది. వాళ్ళు వినేది సినిమా పాటలు. సంగీత కచేరీ వినాలని ఉందమ్మా! కాస్త ఈ వేళ రాత్రి 10 గంటలకు కాసేపు రేడియో వింటాను, పెద్దారా అని ప్రాధేయపడుతూ నాన్నగారు అడిగేవారు. దయ తలచేవారు. కొంతవినేవారు. కొద్దిసేపటికి కట్టేసి లైట్లు ఆర్పేస్తుండేవారు. పైగా కిటికీవైపు గోడకు ఆనుకుని నిలబడి వింటూండేవారు. ఇంతే చాలనుకుని వచ్చి పడుకునేవారు. ఈ వేళ ఆ యిబ్బందిలేదు. కావలసిన కీర్తన కళ్ళెదుటే మొబైల్ లో కనిపిస్తోంది. వినబడుతోంది. పైగా ఒక కీర్తన పదిమంది విద్వాంసుల కంఠాలతో వినగలుగుతున్నాం. పట్టుదల, కృషి ఉంటే సర్వతోముఖంగా సంగీతం ఒంటబట్టే మార్గాలు అనేకం. నా చిన్నప్పుడు పార్కుల్లో సాయంత్రం 5 లగాయితూ రాత్రి 10

గంటల వరకూ కమ్యూనిటీ రేడియో మ్రోగుతుండేది. ఇంకా గుర్తుంది. సెమ్మంగుడి శ్రీనివాసయ్యర్ పాడిన 'యింతపరాకా' మాయామాళవగౌళ రాగంలో ఆనై సోదరుల కీర్తన అలా ఓసారి విని మనసులో దాచుకున్నాను. మళ్ళీ నాలుగైదు దశాబ్దాల తర్వాత కర్నూలులో అదే కీర్తన పాణిగారెదురుగా నేర్చుకున్నాను. ఈ రోజుకూ ఆ కీర్తన నా చెవుల్లో మారుమ్రోగుతూంటుంది. సెమ్మంగుడి కి ఆ రోజుల్లో ఎంతోపేరు.

ఆకాశం నిండి దట్టమైన మేఘాలు ఆవరించి, ఒక్కసారి కుంభవృష్టి వాన పడినట్లుగా ఉండేది సెమ్మంగుడి గానం. సంగీతసిద్ధి పొందిన గాయకుడు. ఆయనకు సంగీతం ఓ తపస్సు.

కొందరి గానం వింటే ఈ జన్మకు దివ్యమైన అమృతోపమానమైన సంగీతం వినగలిగామనే తృప్తి కలుగుతుంది. సంగీత రసజ్ఞులు మెచ్చే గాయకులు, వేరుగా ఉంటారు అనటానికి నిదర్శనం సెమ్మంగుడి. మైలాపురం ఆయన యింటికి వెళ్ళి కాంభోజి రాగంలో ''మరిమరి వచ్చునా'' అనే కీర్తన ఓ రోజు సాయంత్రం ఆయనకు ఎదురుగా నేనూ పిల్లలం పాడి వినిపించాం.

శ్రద్ధగా, స్థిమితంగా కూర్చుని విన్నారు. బయలుదేరుతూండగా, గుమ్మం దగ్గరకు వచ్చి, ఈ కీర్తన భద్రాచల రామదాసుదా? అని అడిగారు. ఆయనకు తెలియని కొత్త కీర్తన చెవిని బడితే చాలు తానూ ఆ కీర్తన పాడాలనే ఉత్సాహం ద్విగుణీకృతమౌతుందనటానికి యిదో ఉదాహరణ.

సంగీత కళానిధి శ్రీపాద పినాకపాణి గారితో మాకున్న రెండున్నర దశాబ్దాల సాన్నిహిత్యంతో చెబుతున్నా, దక్షిణాదిలో బాగా ప్రసిద్ధులై, సంగీతాన్ని ఉపాసనగా భావించి, అనుష్ఠించిన నాదయోగులను ఆయన ఎప్పుడూ స్మరించుకునేవారు.

కొన్ని కొన్ని కీర్తనలు ఏయే విద్వాంసులు పాడి ప్రచారం చేశారో, ఆ విద్వాంసుల వల్ల ఆ కీర్తనల రూపురేఖలు, స్వరూపం ఎలా ఉండేవో పాడి మరీ వివరించేవారు. ఆయన జ్ఞాపకశక్తి అమోఘం.

అంతేకాదు మద్రాసు నగరంలో ఓ ఏడాది పాటుండి, 'సంగీతజ్ఞుడు, ప్రముఖ వైణికుడు' రంగరామానుజయ్యంగార్ వల్ల తెలుసుకున్న అనేక విషయాలు మాతో ముచ్చటిస్తుండేవారు.

తమిళనాడులో నాదస్వర విద్వాంసులు సంఖ్య మనకంటే ఎక్కువ. నేను రేడియో ఎనౌన్సర్ గా ఉద్యోగం చేసే రోజుల్లో ఉదయం ప్రసారం ప్రారంభించే ముందు వినిపించే 'మంగళధ్వని' (నాదస్వర వాద్యం) విషయంలో శ్రద్ధవహించేవాడిని. చాలామంది ఎనౌన్సర్లు సంగీత విషయాలు తెలియకపోవటం కారణంగా రాగాలాపన సగంలోనే ఆపేసి తర్వాత కార్యక్రమాన్ని ప్రారంభించేవారు. సంగీతం తెలిసిన కొందరు దీన్ని హర్షించేవారు కాదు.

కేవలం రెండున్నర, మూడు నిమిషాల వ్యవధిలో ఉండే నాదస్వర విద్వాంసుల రికార్డులను వెదికి, వాటిలో రాగాలాపనను మాత్రం, వినిపిస్తూ, ఆ తర్వాత కార్యక్రమానికి ఎనౌన్సుమెంట్ యిచ్చేవాడిని.

కారై కురిచ్చి అరుణాచలం, నామగిరి పేట, కృష్ణన్, పొన్ను స్వామి సోదరులు, షేక్ చినమౌలానా సాహెబ్ వంటి నాదస్వర విద్వాంసుల గ్రామఫోన్ రికార్డులు ప్రత్యేకంగా నావద్దే ఉంచుకునేవాడిని.

అతి తక్కువ వ్యవధిలో మొత్తం రాగాన్ని ముగించడం ఒక ప్రజ్ఞ. గ్రామఫోన్ రికార్డులలో యిది మనం బాగా గమనించవచ్చు.

పెద్ద పెద్ద కర్ణాటక సంగీత విద్వాంసులు, హిందూస్తానీ సంగీత విద్వాంసులూ, అలా ఎల్. పి. రికార్డుల రూపంలో వినిపించినవారే.

కేవలం రాగాలాపనలో అద్భుతమైన ప్రజ్ఞా ప్రాభవం కలిగిన నాదస్వర విద్వాంసుడు, నాదస్వర చక్రవర్తిగా కీర్తిని సొంతం చేసుకున్న విద్వాంసుడు టి.ఎన్. రాజరత్నం పిళ్ళై (1898-1956) ఎన్ని తరాలు గడిచినా, ఆయన తర్వాత ఎందరు విద్వాంసులున్నా ఆయనే ఆరాధ్యుడు. ఆదర్శనీయుడు.

సంగీతంలో నాదస్వరయోగి – నిత్యజీవితంలో ఒకభోగి, టి.ఎన్. రాజరత్నం. తిరువడుతురై ఎన్. రాజరత్నం పిళ్ళై అందుకోలేని సత్కారాలు, సన్మానాలు లేవు. కాని ఆయన చివర దాకా ఆ భోగం నిలవలేదు. మన తెలుగనాట, గాత్ర సంగీత కచేరీలుంటాయి. వాద్య సంగీత సభలుంటాయి. కానీ నాదస్వర వాద్యానికి వాటిలో అవకాశాలుండవు. కేవలం మంగళవాద్యంగా పెళ్ళిళ్ళలోనో మరేశుభకార్యాలలోనో వినబడే ఈ నాదస్వరానికి కచేరీ గౌరవాన్ని కల్పించినది ఈ రాజరత్నం పిళ్ళై – మహా ప్రజ్ఞానిధి అఖండ పాండిత్యం, విలక్షణమైన, అనితర సాధ్యమైన మనోధర్మం ఆయన సొత్తు.

నాదస్వర విద్వాంసులే కాదు, గాత్రసంగీతం, వాద్యసంగీతాన్ని ఆశ్రయించిన విద్వాంసులకు సైతం ఆదర్శనీయమైనది రాజరత్నం నాదస్వరవాద్యం.

పెళ్ళిళ్ళలోనూ యితర శుభకార్యాలలోనూ పండుగలు, పర్వదినాల్లో వాకిట్లో శోభాయమానంగా వినిపించే మంగళవాద్యం నాదస్వరం.

రెండువేళ్ళూ చూపిస్తూ పురోహితులు సైగ చేయగానే ఒక్కసారి కీర్తన అందుకోవటం, చాలు అనగానే అర్ధంతరంగా ఆపేయడం వంటి దృశ్యాలు మనకెఱుకే.

కానీ, నాదస్వర వాద్యానికి ప్రత్యేకస్థానాన్నీ గౌరవాన్నీ కల్పించిన ఘనత రాజరత్నందే. ప్రతికూల పరిస్థితులకు ఎదురొడ్డి సంగీత సిద్ధి పొందటమే విశేషం. బాల్యంలోనే తండ్రిని పోగొట్టుకోవడంతో, మేనమామ నటేశపిళ్ళై వద్ద పెరిగాడు. నటేశ పిళ్ళై

మంచి గాయకుడే కాదు. నాదస్వర వాద్యంలో నిష్ణాతుడు కూడా.

సంగీతం నేర్చుకునేందుకు ఉత్సాహం ఒక్కటే సరిపోదు అర్హతలూ తగినన్ని ఉండాలి. పక్కవారు పాడితే మనకూ సిద్ధిస్తుందనే భ్రమలో ఉంటారు చాలామంది.

'సీతావర! సంగీజ్ఞానము ధాతవ్రాయవలెరా!' (త్యాగయ్య) శృతిలయలుంటేనే సరిపోదు. సంగీత వాతావరణంలో ఉండాలి. లేదా సృష్టించు కోవాలి. శృతిలయ జ్ఞానం పుష్కలంగా ఉండాలి. కష్టపడి నేర్చుకోవాలనే బుద్ధి పుట్టాలి. నేర్పే గురువు సమర్థుడై యుండాలి. నేర్చుకున్నది ఒంటబట్టి, సాధనతో సంపూర్ణంగా మననం చేసుకుంటూండాలి. ఎవరిలోపాలు వారే తెలుసు కోవాలి. అవతలి వారిలోని గుణాలు తెలియాలి. ఉన్నత స్థితికి చేరుకోవాలనే కోరిక అక్కడితో ఆగిపోకుండా ఉండాలి. ఉన్నదానితో తృప్తిపడి సాధనతో అనుకున్నది సాధించాలనే పట్టుదల ఉండాలి. సంగీత శిక్షణకు అడ్డదారులుగానీ, తేలికమార్గాలుగానీ ఉండవు. లేవు. ఇంతవరకూ ఎవరూ కనిపెట్టలేదు. రానిది రాదు, పోనిది పోదు అని త్యాగయ్య చెప్పినట్లు, నొసట రాసి లేనప్పుడు, ఎంత సాధన చేసినా ప్రయోజనం ఉండదు. ఎదుటివారిని నిందించినా ఉపయోగం అంతకంటే ఉండదు. నటేశపిళ్ళై వద్ద సాధన సాగింది. రాజరత్నం పిళ్ళై ఏకసంథాగ్రాహి. విన్నది విన్నట్లు పాడి వినిపించేవాడు. కొంతకాలం తర్వాత హటాత్తుగా ఈ నటేశపిళ్ళై మరణించాడు. బంధువుల ప్రోద్బలంతో రాజరత్నంను ఆ రోజుల్లో వయొలిన్ వాద్యంలో అఖండ ఖ్యాతిని సంపాదించిన తిరుక్కోడి కావల్ కృష్ణయ్యర్ దగ్గరకు పంపారు. తిరుకోడి కావల్ కృష్ణయ్యర్ సాక్షాత్తూ సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ కు మేనమామ. గొప్ప సాధకుడు.

ఫ్లూట్ శరభశాస్త్రి, వీణధనమ్మాళ్, హరికథా భాగవతార్ గా ప్రసిద్ధుడైన కృష్ణయ్యర్, మృదంగ విద్వాంసులు నారాయణస్వామి అప్ప, అళగనంబి పిళ్ళై, ఫిడేలు గోవిందస్వామి పిళ్ళై, కంజీర వాద్యంలో ఘనుడైన మాంపూండియా పిళ్ళై (పళని సుబ్రహ్మణ్య పిళ్ళైకు గురువు) వంటి మహా విద్వాంసులతో, వైభవంగా వెలిగిన స్వర్ణయుగం అది. 'కృష్ణయ్యర్' సంగీతశిక్షణ చాలా కట్టుదిట్టంగా క్రమశిక్షణతో ఉండేది. తట్టుకోగలిగిన సమర్థులే సంగీతాభ్యాసానికి సిద్ధపడేవారు. సామాన్యులకు చోటుండేది కాదు.

రాజరత్నం పిళ్ళై పంట పండింది. పట్టుదలతో పాఠం చెప్పే గురువు దొరకడం కంటే శిష్యుడికి మరేం కావాలి? పైగా గురుకులవాస విద్య. కూర్చున్నా, లేచినా అనుక్షణం నీడలా ఉండే సద్గురువు సమక్షంలో రాటుదేలాడు రాజరత్నం. తిరుకోడి కావల్ కృష్ణయ్యర్ అఖండ సాధకుడు...

ఒక రోజు రాత్రి 10 గంటలకు కచేరీ

ముగించుకుని యింటికి రాగానే గదితలుపులన్నీ మూసి మళ్ళీ సాధన ప్రారంభించి తెల్లవార్లూ చేసేవాడట. మైసూర్ వాసుదేవాచారి స్వయంగా, ఆయన సాధన, కిటికీ వద్ద నిలబడి విన్నానని తన స్వీయ చరిత్రలో వ్రాశారు.

సంగీత విద్యార్థులు చేయవలసిన సాధనా క్రమం, ఎలా ఓ పద్ధతిలో ఉండాలో తెలియజేసే సన్నివేశం, రాజరత్నం జీవితంలో జరిగింది. ఇదే ఆయన సంగీతాన్ని ఉచ్ఛస్థితిలో నిలపడానికి దోహదపడింది. గమకాలు గొంతులో పలికించలేని కొందరు గాయకులు, ఆ లోపాన్ని సాహిత్యం పై నెట్టేసి భావంపోతుందని తప్పించుకునే వితండవాదన చేస్తూంటారు.

ఎక్కువ గమకాలు సాహిత్యభావాన్ని తెలియనివ్వకుండా చేస్తాయనీ, పొడిపొడిగా పాడితేనే పాడేది అర్థమౌతుందని వీరి భావం. రాజారత్నం వయొలిన్ వోకల్ రెండూ నేర్చుకుంటున్నాడు.

గురుశిష్యులు యిద్దరూ, వయొలిన్ పై తిరువత్తియూర్ త్యాగయ్యర్ బేగడ వర్ణం "ఇంత చలము జేసితే" సాధన చేస్తున్నారు. రాజరత్నం కు ఓ వింత అనుభవమెదురైంది, ఇద్దరూ పాడుకుంటూనే సాధన సాగుతోంది. బేగడ గమకశుద్ధి లేకుండా, వినలేం, వాయించలేం, పాడలేం. విలక్షణమైన, విశిష్టమైన, అందమైన, రక్తైన రాగాలలో బేగడ ఒకటి. ఏ గమకమూలేకుండా, పొడి పొడి స్వరాలతో రాజారత్నం పాడుతూ, వయొలిన్ వాయించడం గమనించిన కృష్ణయ్యర్ కు చిర్రున కోపం వచ్చిందేతడవు చేతిలో కమాన్ తీసి ముఖంపై విసిరాడు. ముక్కుకు దెబ్బతగిలి రక్తం రావటం మొదలైంది. కాసేపటికి కోలుకున్నాడు. "గమకశుద్ధంగా లేని సంగీతం ఎందుకు? అడుక్కు తినటానికా?" అన్నాడు కృష్ణయ్యర్ కోపోద్రిక్తుడై.

"నా సంగీత జీవితంలో మరచిపోలేని సంఘటన అది. ఆతర్వాత నిద్రలో కూడా గమకంలేని సంగతులు అసలు ఊహించనే లేదు" అని ఒక రేడియో యింటర్వ్యూలో చెప్పారు రాజరత్నం.

నాదస్వర చక్రవర్తిగా మారకముందు రాజరత్నం చాలాకాలం పాటకచేరీలు చేశాడు. మదరాసు రేడియో కేంద్రంలో ఆయన గాత్ర కచేరీలు రికార్డింగ్ లున్నాయి. యిప్పుడు అంతర్జాలంలో (యూట్యూబ్) కూడా లభ్యం. రాజరత్నంకు లోలోపల నాదస్వరం వాయించాలనే కోరిక బలీయంగా ఉండేది.

తన సమీప బంధువైన నాదస్వర విద్వాంసుడు పొన్ను స్వామి ప్రోద్బలంతో ఒక శుభముహూర్తంలో నాదస్వర వాద్యానికి శ్రీకారం చుట్టాడు.

అమ్మా సత్రం కన్నుస్వామిపిళ్ళై మొదటి నాదస్వర గురువు. రెండు మూడు ఏళ్లు మాత్రమే

ఈ సంగీత శిక్షణ సాగింది.

నెమ్మదిగా స్థానికంగా ఉండే దేవాలయాల్లో పూజా సమయాల్లో నాదస్వరం వాయించడం మొదలైంది.

మాయూరం, తిరువిడమరుదూర్, వైదీశ్వరన్ దేవాలయాల్లో, రాజరత్నం సంగీత వైభవం పదిమందికీ తెలిసింది.

గాత్రానికి సమానమైన వాద్యం, నాదస్వరం. ప్రసిద్ధ కర్ణాటక సంగీత విద్వాంసుడు యం.యస్. బాల సుబ్రహ్మణ్య శర్మ గురువు శ్రీ పైడిస్వామి కూడా నాదస్వర విద్వాంసులే.

నాదస్వరంలో పలికే గమకాలకూ గాత్రంలో పలికేవాటికీ పెద్ద తేడా ఉండదు. గొంతువిప్పి త్రిస్థాయిలలో సాధన చేయించటంతోనే నాదస్వర వాద్యం ప్రత్యేకత దాగి ఉంది.

**అసాధారణ వ్యక్తిత్వం - అఖండ ప్రజ్ఞా వైభవం :**

రాజరత్నంకు స్వాభిమానం మెండు. తన వ్యక్తిత్వానికి భంగం కలిగించేదెవరైనా ఉపేక్షించేవాడుకాదు. తన సంగీతానికి, తగ్గ గౌరవం లభించకపోతే, మహారాజులను సైతం లెఖ్ఖచేసేవాడుకాదనటానికి నిదర్శనం జరిగిన ఒక సంఘటన. మైసూర్లో దసరా మహోత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతాయి. ముత్తయ భాగవతార్, రాజరత్నంలు మంచి స్నేహితులు. ముత్తయ్య భాగవతార్ కోరికమీదట, ఓ దసరా ఊరేగింపులో, మహారాజా రాజరత్నం పిళ్ళై నాదస్వర వాద్యం ఏర్పాటు చేశారు. స్వయంగా ముత్తయ భాగవతార్ వెళ్ళి ఆహ్వానించాడు. మహాజనమంతా పాలెస్ ముందు గుమిగూడారు. మహారాజా వారు అత్యంత వైభవంగా ఏనుగు అంబారీపై ఆశీనులయ్యారు. తన సహచర బృందంతో రాజరత్నం తో సిద్ధమై ప్రారంభించవలసిన సమయంలో అసహనంతో ముత్తయభాగవతార్ ను యివతలకు పిలిచి అడిగాడు.

''గజారోహణం చేస్తూ మహారాజు ఠీవిగా బయలుదేరితే, నేలమీద నడుస్తూ నేను నాదస్వరం వాయించాలా? ఆయన ఎక్కువ ఏమిటి? నా తక్కువ ఏమిటి?

ఆయన మహారాజు కావచ్చుగాక! నా సంగీతానికి నేనే మహారాజును. నాకు కూడా మహారాజుతో సమానంగా ఎత్తుగా ఉండే సింహాసనం గానీ, గజారోహణం గానీ ఏర్పాటు చేస్తేనే నాదస్వరాన్ని ముట్టు కుంటాను'' అని భీష్మించి కూర్చున్నాడు.

కాసేపు తర్జన భర్జనలు జరిగాయి. సర్ది చెప్పి చూశారు. ఎట్టకేలకు నాదస్వరంతో, ఊరేగింపు ప్రారంభమయ్యింది. రాజతర్నం స్వాభిమానం, ఎలాంటిదో చెప్పడానికే ఈ ఉదాహరణ. యిటువంటి సంఘటనలు ఎన్నెన్నో.

★ ★ ★

సుధాతరంగము

# ఎమ్.ఎల్.వి. అమ్మ....



- మోదుమూడి సుధాకర్
9885183988. విజయవాడ

తమిళనాట, శ్రీమతులు ఎం.ఎస్.సుబ్బులక్ష్మి, డి.కె.పట్టమ్మాళ్, ఎం.ఎల్.వసంతకుమారిగార్లను గాత్ర సంగీత దేవీత్రయంగా పరిగణించవచ్చు. వీరిలో వసంతకుమారిగారి పూర్తిపేరు 'మదరాసు లలితాంగి వసంతకుమారి'(MLV). తక్కిన ఇద్దరికన్న వయసుసులో చిన్నవారైనా, అతి చిన్న వయసులో ప్రతిష్టాత్మక మదరాసు సంగీత అకాడెమీ వారి 'సంగీత కళానిధి' బిరుదాన్ని అందుకున్న ఏకైక మహిళగా గౌరవం అందుకున్నారు. భారత ప్రభుత్వంచే 'పద్మభూషణ్' పురస్కార గ్రహీత ఆమె. విఖ్యాత విద్వద్వాగ్గేయకారులైన జి.ఎన్. బాలసుబ్రహ్మణ్యం(GNB)గారి అనుంగు శిష్యురాలిగా, గురువుగారి బాణీకి సరియైన వారసురాలిగా, సంగీత ప్రపంచంలో కీర్తికేతనం ఎగురవేశారు. అనేక భాషా చలనచిత్రాలకు సైతం నేపథ్యగానం అందించారు. తెలుగులో 'భూకైలాస్' చిత్రంలో 'మున్నీట పవళించు నాగశయనా!' అనే పాట ఆమె గానానికి ఒక మచ్చుతునక! ఆమె గానంలో భక్తిరసం వెల్లువలా ఉప్పొంగుతుంది. శ్రుతిశుద్ధమైన గాత్రం, విలక్షణమైన మనోధర్మం, అసమాన లయజ్ఞానం ఎమ్మెల్వీ గారి ప్రత్యేకతలు.


తన 12 వ ఏట తన తల్లిగారు, 'సంగీతవిదుషి' శ్రీమతి లలితాంగి గారికి సహకార గాయనిగా సిమ్లాలో తొలి కచేరీ చేశారు. రాగాలాపనలో 'గ్రహభేదం' అనే ప్రక్రియను అలవోకగా చేయగల సమర్థురాలు. G.N.Bగారు, తన శిష్యురాలైన వసంతకుమారిగారిని, 'నా జ్ఞానాన్ని ఆకళింపుచేసుకొని, ఆ జ్ఞానాన్ని తనదైన శైలిలో మలచుకొని, అనుకరించక, అనుసరిస్తూ, అభివృద్ధి చేసుకొన్న ప్రతిభావంతురాలు'అని అభినందించారు. స్త్రీలలో అరుదైన, బరువైన పురుషగాత్రం ఆమెది! 'అమ్మ దగ్గర నేను సంగీతం నేర్చుకున్న పన్నెండేళ్లలో, ఇంటివద్ద ఆమె సాధన చేయటం ఏనాడూ చూడలేదు. ఆశ్చర్యమేమిటంటే, కచేరీకి వెడుతూ కారులో ఒక రాగం, తానం, పల్లవిని తయారుచేసుకొనేవారు.' అన్నారు ఎమ్మెల్వీ గారి ముఖ్య శిష్యురాలైన శ్రీమతి సుధారఘునాథన్. ప్రఖ్యాత వైలిన్ విద్వాంసురాలు, పద్మశ్రీ అవసరాల కన్యాకుమారి గారు, ఎమ్మెల్వీ గారిని ప్రస్తుతిస్తూ, "వసంతకుమారిగారు గొప్ప విద్వాంసురాలు మాత్రమే కాదు. గొప్ప మనసున్న మాతృమూర్తి. నా 18వ ఏట నా వాద్యం విని, ప్రోత్సహించదలచి, నన్ను

విజయనగరం నుండి మదరాసు తీసుకెళ్లి, తన ఇంటనే ఉంచుకొని, కన్న కూతురికన్న మిన్నగా విద్యచెప్పి,నా వైలిన్ సహకారంతో వేలాది కచేరీలు చేశారు. ఒకమారు నా చిన్నతనంలో, రేడియో జాతీయ సంగీత కార్యక్రమంలో పాడేందుకు అమ్మకు కాంట్రాక్ట్ వస్తే, అందులో సహకారంగా పెట్టుకోవటానికి కావలసిన రేడియో గ్రేడ్, అప్పటికి నాకు లేకపోవటంతో, ఢిల్లీలోని రేడియో ప్రధానకేంద్రంలో సంబంధిత శాఖాధికారులుగా పనిచేస్తున్న 'వీణ విద్వాన్' ఈమని శంకరశాస్త్రిగారికి స్వయంగా ఆమె ఇలా లేఖవ్రాశారు. 'నేను ప్రస్తుతం ఎక్కువగా చిరంజీవి కన్యాకుమారి వైలిన్తో కచేరీలు చేస్తున్నాను. అయితే, ఆమెకు ఈ కార్యక్రమంలో నాతో పాల్గొనటానికి తగిన గ్రేడ్ లేనందున, ఆమెకు అది లభించిన తరువాత, పాడేందుకు నన్ను అనుమతించగలరు'.. లేఖ అందుకున్నవెంటనే ఈమనివారు, నాకు ప్రత్యేక సడలింపు ఇస్తూ, అమ్మకు సహకరించేందుకు నన్ను అనుమతించారు. ఆమె నాపై అంతటి ప్రేమ చూపేవారు. నాకు వేరే కచేరీ ఉన్నరోజున, అమ్మకు కూడా కచేరీ వస్తే, నా వైలిన్ సహకారం కోసం, తన కచేరీ తేదీని మార్చుకునేవారు." అని పేర్కొన్నారు. వసంతకుమారిగారు ఎంతో జాలిగుండె గలవారు. ఎవ్వరికీ తెలియకుండా ఎన్నో గుప్తదానాలు చేసేవారు. మదనపల్లిలోని 'రిషివ్యాలీ పబ్లిక్ స్కూల్'లో గాత్రసంగీత అధ్యపకురాలిగా ఒక దశాబ్దికాలం పనిచేసిన సమయంలో అక్కడ ఎమ్మెల్సీగారికి స్నేహితురాలు, అభిమాని అయిన ఒకావిడ తరచు వారి ఇంటికి వస్తూ ఉండేవారు. ఎంతో పేదరాలయిన ఆవిడకు ఎమ్మెల్సీగారు శక్తి కొలది సహాయంచేస్తూ ఉండేవారు. కొంతకాలానికి అనారోగ్య కారణంగా ఎమ్మెల్సీగారు ఉద్యోగాన్ని వదలి,1990లో తిరిగి మదరాసు చేరుకున్నారు. ఆ విషయం తెలియక, మదనపల్లిలోని స్నేహితురాలు మదరాసు వచ్చి, ఎమ్మెల్సీగారిని కలసి, తన కుమార్తె వివాహ శుభలేఖను ఇచ్చి, అది జరిపించేందుకు తన ఆర్థిక స్తోమత సరిపోదని కన్నీళ్లు పెట్టుకుంది. అప్పటికి ఎమ్మెల్సీగారు క్యాన్సర్తో బాధపడుతూ, చేతిలో డబ్బు, ఆదాయంలేని స్థితిలో ఉన్నారు.అయినా ఆలోచించక, తన మెడలో పసుపు కొమ్ము కట్టుకొని, ఎంత వారించినా వినకుండా, తన మంగళసూత్రాన్ని తీసి, స్నేహితురాలికి ఇచ్చారు. ఈనాటికీ, ఎవరికీ తెలియని ఈ విషయాన్ని స్వయంగా కన్యాకుమారిగారు నాకు చెప్తూ, ఇలా అన్నారు: 'ఆ తల్లికి చివరిలో సేవ చేసుకొనే అదృష్టం నాకు కూడా కలిగింది.1990 అక్టోబర్ 31 వ తేదీన తన 62 వ ఏట, అమ్మ పరమపదించారు. ఆ వార్త విని, అసంఖ్యాకులైన అభిమానులు సుదూర ప్రాంతాలనుండి సైతం, కుంభవృష్టిలోనూ, ఈదుకుంటూ ఆమె ఇంటికి వచ్చి, బరువెక్కిన గుండెలతో నీరాజనాలు పట్టారు. అటువంటి అరుదైన కళామతల్లుల జీవితం ఎల్లరకూ ఆదర్శప్రాయం'.

★ ★ ★

# పారుపల్లి వారి గజారోహణ మహోత్సవ వేడుక

- మోదుమూడి సుధాకర్



'ఆంధ్ర కవితాపితామహుడు' అల్లసాని పెద్దనను పల్లకిలో మోసి, కనకాభిషేకం చేసిన శ్రీకృష్ణదేవరాయల వంటి రాజులు ఈనాడు దుర్భిణితో వెదకినా దొరకరు.

సంగీతకళ విషయానికొస్తే, తరతరాలుగా ప్రజలే ఆ కళను ఆదరించి, శిరసున పెట్టుకున్న మనసున్న మహరాజులు.

నూటయాభైఏళ్ళ క్రితం, పవిత్ర కావేరీ తీరంనుండి సంగీత బీజాలను తెచ్చి, పావన కృష్ణాతీరంలో పాదుకొల్పినది సుసర్ల దక్షిణామూర్తి శాస్త్రిగారైతే, ఆ బీజాలను మహావృక్షాలుగా చేసినవారు పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారు. ఈనాడు ఆ వృక్షాలు శాఖోపశాఖలుగా ఎదిగి, వాటికమ్మని ఫలాలను మనకిస్తున్నాయి. అటువంటి సంగీత గురువులకు ఈనాటికీ 106 సంవత్సరాలుగా వర్ధంతి మహోత్సవాలు బెజవాడలో జరుగుతున్నాయంటే, అది వారి శిష్యప్రశిష్యుల, ప్రజల సహకారంతో చేయడం వల్లనే సాధ్యమైంది.

సుసర్లవారు, సంగీత విద్య నేర్చుకొనాలనే దృఢసంకల్పంతో కాలినడకన, కృష్ణా జిల్లా పెదకళ్ళేపల్లి గ్రామం నుండి తంజావూరు వెళ్లి, అక్కడ త్యాగరాజస్వామి శిష్యులు,మేనల్లుడు అయిన ఆకుమడుల వేంకటసుబ్బయ్యగారి వద్ద శుశ్రూషచేసి, విద్య నేర్చుకొని వచ్చి, ఆ విద్యను, ఉచితంగా అన్నంపెట్టి, గురుకులపద్ధతిలో ఎందరెందరికో దానంచేశారు. ఏనాడూ వేదికపై ప్రదర్శించి, ధనార్జనకు తన విద్యను వినియోగించలేదాయన.

వారి శిష్యులు పారుపల్లివారు ఆ గురుకులాన్ని కొనసాగించి, బెజవాడ కేంద్రంగా, కులమతాల కతీతంగా సంగీత విద్యావ్యాప్తి చేశారు. శ్రీయుతులు బాలమురళీకృష్ణ, అన్నవరపు రామస్వామి, ఎన్. సి.హెచ్.కృష్ణమాచార్యులు, నేతి శ్రీరామశర్మ, చిలకలపూడి వేంకటేశ్వరశర్మ, వంకదారు వేంకట సుబ్బయ్యగుప్త, మంగళంపల్లి పట్టాభిరామయ్య, తిరుపతి పొన్నారావు, దత్తాడ పాండురంగరాజు, సరిదే సుబ్బారావు, దాలిపర్తి పిచ్చహరి సోదరులు, అద్దంకి శ్రీరామమూర్తి, అరుంధతీసర్కార్, టి.కె యశోదాదేవి, ఎమ్.వి.రమణమూర్తి, జి.వి. రామకుమారి మొదలుగా శతాధికమైన విద్వాంసులు పారుపల్లివారి అంతేవాసులే.

వీరంతా తమ గురువులైన పంతులుగారిని ఆదర్శంగా తీసుకొని, సంగీత విద్యా వ్యాప్తి చేయగా, వారి శిష్యులు అనేకులు తిరిగి అదే సాంప్రదాయాన్ని ఈనాటికీ కొనసాగిస్తున్నారు.

త్యాగరాజ సంగీత వారసత్వం తెలుగునేలపై పరిఢవిల్లడానికి ప్రధాన కారకులైన పారుపల్లివారికి షష్ట్యబ్ధిపూర్తి సందర్భంగా వారి శిష్యులు,బెజవాడ ప్రజలు అద్భుతమైన పౌరసన్మానంచేసి, 26-9-1943 న,'గజారోహణ మహోత్సవం' వైభవంగా నిర్వహించారు. ఆ సన్మాన వేడుకలు ఆంధ్ర సంగీత చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపదగ్గవి.

# శరశరసమరైకశూరా - కుంతలవరాళి

- ఆలమూరు విజయభాస్కర్



త్యాగరాజస్వామియొక్క 'శరశరసమరైకశూర' అనే కృతినిగురించి ఆలోచిస్తునప్పుడు, పరమాత్మునియొక్క అఘటనఘటనాసామర్థ్యమును వర్ణించే క్రింది శ్లోకం నాకు గుర్తుకువస్తుంది.

**అంభోధిః స్థలతాం, స్థలం జలధితాం, ధూళీ లవః శైలతాం;**
**మేరుః మృత్కణ తాం, తృణం కులిశ తాం వజ్రం తృణ ప్రాయతాం;**
**వహ్నిః శీతలతాం, హిమం దహనతాం ఆయాతి య స్వేచ్ఛయా;**
**లీలా దుర్లలితాద్భుత వ్యసనే దేవాయ తస్మై నమః॥**

'ఈశ్వరుని శక్తి ఎటువంటిదంటే, కేవలం ఆయన ఇచ్ఛామాత్రముచే సముద్రం యింకిపోయి స్థలంగా మారుతుంది, స్థలంగా వున్నది సముద్రంగా మారుతుంది, చిన్నదుమ్ముకణం కొండంత అవుతుంది, మేరుపర్వతం యిసుకరేణువు అయిపోతుంది, గడ్డిపోచ వజ్రాయుధమవుతుంది, వజ్రాయుధం గడ్డిపోచగా మారుతుంది, అగ్ని చల్లబడుతుంది, మంచు దహించివేస్తుంది. ఈ లీలలన్నీ చూపగల ఆ ఈశ్వరుడికి నమస్కరిస్తాను' అని దీని అర్థము.

పై శ్లోకము రూపరహితుడైన పరమాత్ముని దృష్టిలో పెట్టుకుని చెప్పినది.

కానీ, 'శరశరసమరైకశూర' అనే కృతిలో త్యాగరాజస్వామి రామునియొక్క అఘటనఘటనాశక్తిని వర్ణిస్తారు. ఈ వర్ణనలో మరొక చమత్కారమును కూడా చూపిస్తారు త్యాగరాజస్వామి. దానిని తరువాత వివరిస్తాను.

రాముని లీలలను వర్ణించే ఈ కృతిలో మనకు ప్రధానంగా వీర, అద్భుత రసాలు గోచరిస్తాయి. అయితే ఇది కేవలం వర్ణనేనా ? తరచిచూస్తే ఇందులోకూడా ఒక సుందరమైన గూఢార్థమూ, వేడికోలూ మనకు కనబడతాయి.

ఈ రచనలోని గూఢార్థము కొంచెము లోతుగా పరిశీలిస్తే మనకు తెలుస్తుంది కాబట్టి, ఇందులోని శైలిని కదళీపాకముగా భావించవచ్చు. త్యాగరాజస్వామి ఈ కృతిలో తన మనవిని వ్యంగ్యముగా తెలుపుతారు. అందుచే ఈ కృతిని 'వక్రోక్తి' అని భావించవచ్చు.

ఇప్పుడు ఈ కృతిని పరశీలిద్దాం.

ప. **శరశరసమరైకశూర**
**శరధి మద విదార ॥శరశర॥**

**శరశర:**

ఇంతకుముందు చెప్పినట్లు, త్యాగరాజకృతిలో మొట్టమొదటి పదము చాలా విలక్షణమైన పదమై, ఆయన హృదయభావాన్ని సూచించే కీలకపదముగా గోచరిస్తుంది.

చాలామంది పండితులు 'శరశరసమరైకశూర'

అంటే అనేక శరములు ప్రయోగించగలిగిన ఏకైక శూరుడనే అర్థాన్ని సూచిస్తారు. కాని అది సరికాదు అని నా ఉద్దేశ్యము.

ఇది 'శరశర' మరియు 'సమరైకశూర' అనే రెండు విశేషణాల కలయిక అని నేను భావిస్తాను.

ఇక్కడ 'శరశర' అంటే రెండు శరములని కాదు. ఇక్కడ మొదటి 'శర' అన్నది ఒకరకమైన దర్భను సూచిస్తోంది.

దర్భలలో 'దర్భ', 'కుశ', 'బర్హిస్సు' మరియు 'శరము' అనే నాలుగు జాతులున్నాయి. వీటిలో ముఖ్యంగా 'శర' జాతి దర్భలను గృహనిర్మాణంలో ఉపయోగిస్తారు.

కాబట్టి ఇక్కడ 'శరశర' అంటే 'దర్భనే శరముగా ఉపయోగించినవాడా' అని అర్థము.

ఇది రామాయణంలోని ఒక విశేషమైన ఘట్టాన్ని సూచిస్తోంది....

సీతారాములు వనవాస సమయములో పంచవటీ తీరములో ఒక సుందరమైన పర్ణకుటీరమును నిర్మించుకొని అక్కడ ఆనందముగా గడుపుతున్నప్పుడు, ఒకరోజు వారి ఏకాంతాన్ని భగ్నంచేస్తూ, ఒక కాకి సీతను చీకాకు పెడుతున్నప్పుడు, రాముడు తనపక్కనే నేలమీదనున్న ఒక దర్భనుతీసి, బ్రహ్మాస్త్రముగా అభిమంత్రించి ఆ కాకిపై ప్రయోగిస్తాడు. అప్పుడు ఆ కాకి ముల్లోకాలూ పరిగెత్తి, ఎక్కడా రక్షణ లభించక తిరిగి రామునే శరణువేడుతుంది. అప్పుడు శ్రీరాముడు కరుణించి, ఆకాకికి ఒక్క కన్నుమాత్రం పోయేలా చేసి, దానిప్రాణాలను కాపాడతాడు.

ఇక్కడ 'శరమునే' శరముగా సంధానించుటలో రాముడు ఎంత విలక్షణమైన చతురత చూపిస్తాడో, త్యాగరాజస్వామి కూడా 'శరశర' అనే వర్ణనలో అంతే విలక్షణమైన సంబోధనా చాతుర్యం చూపిస్తారు. కాబట్టి ఇదే ఈ కృతిలోని కీలకమైన పదము.

**సమరైకశూర:**

యుద్ధభూమిలో ఏకైక వీరునిగా నిలబడేవాడా అని సంబోధన. దీనికి వివరణ అనుపల్లవిలో మనకు కనబడుతుంది.

**శరధి మద విదార :**

సముద్రముయొక్క గర్వమును హరించినవాడా అంటే లంకకు వారధి నిర్మించడంద్వారా, సాగరుని గర్వాన్ని అణచినవాడా అని సంబోధన. ఈ సంబోధనల ద్వారా త్యాగరాజస్వామి రామునియొక్క అనితర సాధ్యమైన శక్తిని కీర్తిస్తున్నారు.

అ. **సురరిపు మూలబలమను తూల గిరుల**
**కనల సమమౌ శ్రీ రామ (శర)**

**సురరిపుమూలబలము :**

అంటే రావణునియొక్క ప్రత్యేక సైనికదళము అని అర్థం. సాధారణంగా యుద్ధంలో తమ సైన్యం ఓడిపోతున్నప్పుడుమాత్రమే ఈ ప్రత్యేకసైనికదళాలు రంగంలోకి దిగుతాయి.

**అను తూలగిరులకు :**

తూలగిరులు అంటే దూదికొండలు అని అర్థం.

అవి చూడడానికి చాలా పెద్దవిగా కనబడతాయి. కాని ఒక్క అగ్గిపుల్లతో వాటిని కాల్చెయ్యవచ్చు.

**అనల సమమౌ శ్రీరామ :**

అంటే రావణుని ప్రత్యేక రాక్షససైనికదళాలను దూదికొండలవలె కాల్చివేసే అగ్నికి సమానమైనవాడా! అని సంబోధిస్తున్నారు. ఇక్కడ త్యాగరాజస్వామి రాముడు సమరైకశూరుడు ఎలా అయ్యాడో వివరిస్తున్నారు.

**చ. తొలిజేసిన పాపవనకుఠారమా కలనైనను సేయగలేని బలువిలును విరిచి వెలసిన శ్రీరఘుకులవర బ్రోవుము త్యాగరాజనుత (శర)**

**తొలిజేసిన పాపవనకుఠారమా :**

అంటే త్యాగరాజస్వామి ఇక్కడ తను పూర్వజన్మములలో చేసిన పాపములనే అడవులను నరికివేసే గొడ్డలిగా రాముని అభివర్ణిస్తున్నారు.

దీని భావమేమిటంటే, రామా! నీవు అనేక అనితర సాధ్యమైన కార్యాలు చేశావు, కానీ నీవే చేయగలిగిన ఇంకొక్క మహత్కార్యం మిగిలిపోయింది. అది నీవుతప్ప ఇంకెవరూ చేయలేరు అని గడుసుగా వేడుకుంటున్నారు.

**కలనైనను సేయగలేని**
**కలలోనైనా ఊహించలేనటువంటి**

**బలువిలును విరిచి వెలసిన :**

శివధనుస్సును విరచినవాడవు నీవు అంటున్నారు త్యాగరాజస్వామి ఇక్కడ.

అంటే ఇక్కడ త్యాగరాజస్వామి రామా! నీవు ఎవ్వరూ ఊహించనట్లుగా శివధనుస్సునే విరిచిన వాడవు. నీకు నా పాపములనే అడవులను నరకడం కష్టం కాదులే అని సున్నితంగా చమత్కరిస్తున్నారు. ఈ చమత్కారం ఈ కృతికి కొంత హాస్యరసాన్ని జోడిస్తుంది.

**శ్రీరఘుకులవర :** గొప్పదైన రఘు వంశములో జన్మించిన శ్రేష్టుడా అని స్తుతి.

**బ్రోవుము త్యాగరాజనుత :** నిన్ను స్తుతించే త్యాగరాజును రక్షింపుము అని వేడికోలు.

**త్యాగరాజహృదయము:**

"రామా! నీవు అనితరసాధ్యమైన మహత్కార్యములను చేయుటకు సమర్థుడవు. దర్భను బ్రహ్మాస్త్రముగా ప్రయోగించితివి. సముద్రపు గర్వమడచితివి. రావణుని మూలబలములను ఒక దూదిపర్వతమును అగ్ని దహించినట్లు నాశనముచేసితివి.

ఇట్టి శక్తిగల నీవే నా పూర్వజన్మల పాపములనే గొప్ప అడవిని ఒక గొడ్డలివై నరకగలవు. ఎవ్వరూ ఊహించనట్లు శివధనుర్భంగము చేసితివికదా. అట్లే ఓ రఘువరశ్రేష్టా! నిన్ను పూజించు నన్నుకూడా రక్షింపుము."

ఇట్టి రసవంతమైన, చమత్కారభరితమైన స్తుతి జగదానందకరుని మనస్సునుకూడా రమింపజేయగలదు....

★ ★ ★

# భక్తి సంగీతాల వారధి - నారద విభూతి

**భాగవతుల చంద్రికా శైలజ**
విజయనగరం

నారదమహర్షి ఒక భగవద్విభూతి. చారిత్రాత్మక వ్యక్తియో, పురాణ కథలలో ఒక పాత్రయో కాదు. బ్రహ్మ మానస పుత్రుడైన నారదుడు సదా ఆనందాన్ని అనుభవించే గంధర్వులలో ప్రధానుడు.

**"తతో హాహా హూహూశ్చ నారద స్తుంబురు స్తథా**
**ఉపగాయితు మారబ్జా గాంధర్వ కుశలారవిన్**
**షడ్జ మధ్యమ గాంధార గ్రామ త్రయ విశారదాః"**
ततो हा हा हू हुस्छा नारद स्तुम्बुरु स्तथा
उपगायितु मारबजा गंधर्व कुसलारवीं
शडजा मध्यम गांधारा ग्राम त्रय विसारदाः

గాంధర్వ కౌశలానికి ఆరంభకులు నారద తుంబురులు. వీరు గ్రామత్రయమైన షడ్జ, మధ్యమ, గాంధార గ్రామాలలో ప్రవీణులని మార్కండేయ పురాణం వివరించింది.

భక్తి అనునది ఒక అతీంద్రియ విషయము. దీనిని నిర్వచించడం అసాధ్యము అని జగత్తు ఎరిగిన సత్యము.

నారద మహర్షి లోకోపకారార్ధం భక్తి విషయమును తన అనుభవమునకు గోచరించినంత, మాటకు అందినంత యధా శక్తి నిర్వచించెను.

భక్తి పరిపూర్ణంగా కొలువైయున్న హృదయంతో శత తంత్రీ వీణయైన మహతీ వీణా గానంతో నిరంతరం హరినామ సంకీర్తనం చేస్తూ లోక కళ్యాణకారుడై భక్తి మార్గాన్ని సాధన చేయడానికి భక్తి సూత్రాలను లోకాలకు ప్రబోధించాడు.

త్రిలోక సంచారి యైన నారదుడు సంగీతానికి భక్తి వారధి. వేదాలలో సామవేదం సంగీతానికి ఆధారం. దీనినే మార్గమని, గాంధర్వమని పిలుస్తారు.

నారదీయ శిక్ష, నారదీయ మకరందము అను సంగీత లక్షణ గ్రంధాలు నారద ప్రణీతములుగా సంగీత లక్ష్యానికి (ప్రాచీన సంగీత లక్ష్యానికి) ఆధారములు. 11వ శతాబ్దమునకు చెందిన శిక్షాకారుడు, మకరందకారుడు అయిన నారదుడు, దేవర్షి నారదుని అంశ అని భావన చేయవచ్చు. నారద గానలోలుడైన నారాయణ నామ సంకీర్తనం ద్వారా భక్తి పరిమళాలు లోకాలలో వికసింపజేసే భక్తి సంగీతాల వారధి నారద విభూతి.

కలౌ నామ సంకీర్తనం - కలియుగంలో భక్తికి సాధనము సంకీర్తనము.

సంగీతము సాధనంగా భక్తిని గానము చేయుట సంకీర్తనము. భగవద్భక్తికి సాధనం గానము అని నారదుడు భక్తి సూత్రాలలో వివరించారు.

తస్య సాధనాని గాయంత్యాచార్యాః (तस्याः साधनानी गायांत्याचार्याः) - 34 వ నారద భక్తి సూత్రం

అవ్యావృత భజనాత్ (अव्यावरिता भजनात) - 36వ నారద భక్తి సూత్రం

లోకేపి భగవద్గుణ శ్రవణ కీర్తనాత్ (लोकेपि भगवादगुणा श्रवना कीर्तनात) - 37 వ నారద భక్తి సూత్రం

భక్తికి వ్యుత్పత్తి అర్ధం – భజ సేవాయాం

భజన – భగవద్గుణ గానం

సదా బ్రహ్మానందంలో నిమగ్నుడై ఉండి వీణానాదమందు ఆశక్తుడై ఉంటాడు అని అహోబలుడు తన సంగీత పారిజాత గ్రంథంలో నారదుణ్ణి ప్రస్తుతించారు.

**ఐహికా ముష్మికా త్యక్త్వా దేవర్షి ర్నారదః సదా।**
**బ్రహ్మానందోపి వీణాయాం వాదనేని యాతి భవేత్॥**
ऐहिका मुष्मिका त्यक्तवा देवर्शि नारदाः सदा
ब्रहमानन्दोपी वीणायाम वादनेनी याति भवेत

వైదిక గానానికి – లౌకిక గానానికి వారధి నారదీయ శిక్షా గ్రంథం. భగవద్భక్తికి సాధనం గానం అన్న సత్యం క్రింది శ్లోకంద్వారా తెలియబడుచున్నది.

**"నాహం వసామి వైకుంఠే, నయోగి హృదయే రవౌ**
**మద్భక్తా యత్ర గాయంతి తత్ర తిష్ఠామి నారదా!"**
नाहम वसामी वैकुंठे नयोगी ह्रदये रवौ
मदभकता यत्रा गायन्ती तत्र तिशठामी नारदा

నేను వైకుంఠంలో ఉండను, యోగుల హృదయాలలోనూ ఉండను. నా భక్తులు ఎక్కడ గానం చేస్తూ ఉంటారో అక్కడ తిష్ఠ వేసుకుని కూర్చుంటానని విష్ణుమూర్తి నారదునితో పలికిన పలుకులు.

నారదుని ద్వారా రామదీక్షని స్వీకరించి ఉపాసించిన వాల్మీకి తపస్సు పండి రామాయణ మహాకావ్యం ఆవిర్భవించింది. ఆ రామాయణ మహాకావ్యం రాముని సభలో లవకుశులు వీణాగానంతో గానం చేసారు.

ధృవుడు, ప్రహ్లాదుడు మొదలైన భాగవతోత్తములైన వారికి భక్తి మార్గాన్ని ప్రబోధించినది నారద మహర్షియే!

సాధకుల వివేకాన్ని మాయ ఆవరించినప్పుడు నారదుని ఉపదేశం వల్ల మాయ తొలగి భగవత్ స్ఫురణ కలగడం భాగవత కథాసారంగా జగమెరిగిన సత్యం.

విష్ణుమూర్తి ఏకవింశతి అవతారాలలో ఒక దివ్యావతారం నారదమహర్షి. భగవద్ జ్ఞానాన్ని గానం చేస్తూ త్రిలోక సంచారం చేస్తూ భక్తి వ్యాప్తి చేసిన దివ్య విభూతి నారద మహర్షి. భక్తి సంగీతాల వారధి నారద విభూతి అన్న సత్యాన్ని వివరణ చేయడమే ఈ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

* నారద మహర్షి
* భగవద్ జ్ఞాన గానం – నామ సంకీర్తనం
* వైదిక గానం
* లౌకిక గానం
* నారదోపాస్తి మంత్రం – సద్గురు త్యాగరాజ స్వామి
* నారద మహర్షి అవతార వివరణ
* గురు పరంపర
* నారద మహర్షిని గురువుగా నారాయణుడు ప్రకటించడం
* నారద భక్తి సూత్రాలలో భగవద్ జ్ఞాన గానమైన భజన, సంకీర్తనలకు సంబంధించిన సూత్రాల వివరణ
* నారదీయ శిక్ష, వైదిక–లౌకిక సంగీతాల వారధి
* నారదోపాస్తి మంత్రోపాసన సిద్ధి పొంది నారదుని దర్శన భాగ్యం, స్వరార్ణవం, వర నారదీయం

సంప్రాప్తించి, ఆ ఆనందానుభవంలో నారద పంచరత్నాలను సద్గురు త్యాగరాజస్వామి కీర్తించిన తీరు.

**నారద మహర్షి :**

నారద అనే పదానికి అర్థం ''పరమాత్మ విషయ జ్ఞానాన్ని ఇచ్చువాడు''

''నారం దదాతి ఇతి నారదాః'' (नारम दादाति इति नारदाः)

నారం అనగా జ్ఞానం అని అర్థం. జ్ఞానాన్ని ప్రసాదించే వాడు నారదుడు. జ్ఞానమనగా తత్త్వ జ్ఞానమే.

నారదముని ప్రస్తావన అనేక పురాణాలలో కనిపిస్తుంది. బృహన్నారదీయ పురాణం నారదుని పేరుతో ఉన్నది. మార్కండేయ పురాణం, విష్ణు పురాణాలలో నారదుని ప్రస్తావన ఉన్నది. ఋగ్వేదంలో కణ్వ గోత్రికుడు గాను, మార్కండేయ పురాణంలో గాంధర్వ కౌశలం ఆరంభకుడి గానూ, రామాయణంలో నారద వాల్మీకి సంవాదంలోనూ, మహాభారతంలో పర్వతుడు అనే గంధర్వునికి మేనమామగా నారదుని ప్రస్తావన కలదు.

ఎందరో భాగవతులకు భక్తి మార్గాన్ని ఉపదేసించిన గురువు నారదుడే. నారదుని ప్రస్తావన ఋగ్వేదంలో కూడా కలదు.

బ్రహ్మ మానస పుత్రునిగా మనుస్మృతి తెలుపుచున్నది.

ప్రకృత బ్రహ్మ యొక్క ఈ కల్పమందు శ్రీ మహావిష్ణువుకు గల ఏక వింశతి అవతారములలో నారద మహర్షి మూడవ అవతారము. నారదుడు పూర్వ జన్మమందు దాసీ పుత్రునిగా జన్మించి, బాల్యమందే మహాత్ముల సేవా భాగ్యము వలన తరువాత జన్మాంతర పుణ్యఫలం వలన దేవర్షి అయ్యెనని పురాణముల వలన తెలియుచున్నది.

సాధకుల వివేకాన్ని మాయ ఆవరించినపుడు నారదుని ఉపదేశం వల్ల మాయ తొలిగి భగవత్ స్ఫురణ కలగడం భాగవత గాథల వల్ల తెలియబడుచున్నది. లౌకికంగా సామాన్య భక్తులు నారదుని కలహభోజనుడు, పోరుతిండి అను నామములతో వ్యవహరిస్తారు. పురాణాలను పరిశీలిస్తే ఆ కలహాలు లోక కళ్యాణ కారకములనే సత్యం బోధపడుతుంది.

**గాంధర్వ కౌశలానికి ఆరంభకుడు భక్తి సూత్ర ప్రబోధకుడు నారదుడు :**

మహతి అనే వీణను చేత ధరించి భగవద్ జ్ఞానాన్ని గానం చేస్తూ త్రిలోక సంచారియై భక్తి మార్గమును ఉపదేశించు సద్గురువు నారద మహర్షి!

**మహతీ వీణా వర్ణనం :**

కోహలీయం అనే గ్రంథంలో నారదుని యొక్క వీణ అయిన మహతీ వీణా వర్ణన కలదు.

భరత ముని తరువాత సుప్రసిద్ధులైన నాట్య ప్రవర్తకుడు కోహలుడు. ఈయన కోహలీయం అనే గ్రంథాన్ని రచించారు. ఈ గ్రంథం ప్రకారం నారదుని వీణకు ఆధునిక కాలంలో ఇండియన్ హార్ప్‌కు పోలిక ఉన్నట్లు తెలియుచున్నది.

**నారదుని మహతీ వీణా వర్ణనం :**

**దండం వంశమయం కాంతం వర్తులం తుంబ యుగ్మకం**
**నవముష్టి స్వరస్థానం ఛాత్ర యత్నేన కారయేత్।**

**తస్మిన్ దండే సప్త సంఖ్యా మోటనీం సన్నివేశయేత్**
**దక్షిణే విన్యేసేత్ అన్యత్ క్షుద్రతంత్రీ ద్వయం క్రమాత్**
**వృక్ష వజ్రమయీ కార్యా మోటనీ దండ వజ్రికా**
**తావచ్చ భ్రామయేత్ పూర్వాం మోటనీంచ శనైః శ్చనైః**
**అస్యా స్త్వష్టాదశ ప్రోక్తాః సారికాః పూర్వ సూరిభిః**
**ఏతస్తు తారా వాదిన్యః తిష్టంతే పది కోపరి**
**మదన స్యచస్థికస్యచ యోగేన సుదృడీకృతాః**
**మహత్యానామ వీణయా ఏతల్లక్షణ ముచ్చతే**

दंडम वंसमयम कांतम वर्तुलम तुंब युग्मकम
नवा मुश्टि स्वरास्थानम छात्र यतनेना कारायेत
तस्मिन दांडे सपत संख्या मोटानीं सन्निवेसयेत
दक्षिणे विन्येसेत अन्यत क्षुद्र तंत्री द्वयम क्रमात
वृक्षा वज्रमायी कार्या मोटनी दंड वज्रीका
तावच्छ भ्रमायेत पूरवां मोटानींच षनैः स्चनैः
अस्या स्त्वश्टादस प्रोक्ताः सारिकाः पूर्वा सूरिभिः
येतस्तु तारा वादिण्यः तिश्टनते पदिकोपरी
मदन स्याचस्थिकस्यचा योगेना सुदृडीक्रितः
महत्यानामा वीणयाह येतल्लाक्षण मुच्छते

వెదురుతో చేసిన దండము పైన మెరుగు పూత ఉంటుంది. వర్తులాకారంలో ఉన్న రెండు సొరకాయ బుర్రలు దండానికి ఇరువైపులా అమర్చబడి ఉంటాయి. తొమ్మిది పిడికిళ్ళ నిర్దిష్టమైన దూరంలో ఆ దండంపైన స్వర స్థానాల తంత్రుల చట్రం ఏర్పాటు చేయబడి ఉంటుంది. అది పరిశ్రమతో కూడిన గణనీయమైన పని. ఆ చట్రంలో ఏడు తంత్రులు బిగించబడి ఉంటాయి. ఆ చట్రంను మోటనీ అని పిలుస్తారు. దానికి అమర్చబడిన తంత్రులు మొత్తం 9. కుడివైపున అమర్చబడే తంత్రులను క్షుద్ర తంత్రులు అంటారు. కర్రతోనూ, లక్క, సున్నము, లోహము వీటిలో ఏదైనా ఒక దానితో దండ వజ్రిక, మోటనీ చట్రాన్ని తయారు చేయాలి. మోటనీలోని తంత్రులపైని వేళ్ళతో మెల్ల మెల్లగా స్థాయి పొడుగునా మీటుతూ వాయించాలి. ఈ తొమ్మిది తంత్రులకు అటూ ఇటూ 18 సారికలు (తీగను బిగించడానికి కావలసిన బిరడాలు) ఉండాలని, తంత్రులలో తార షడ్జమం జంత్రానికి దగ్గరగా ఉంటుందని, క్రమంగా అవరోహణ గతిలో స్థాయి తగ్గుతూ తీగ పొడవు హెచ్చుతూ తార షడ్జమానికి రెట్టింపు పొడవులో ఆధార షడ్జమం సిద్ధం చేసుకోవాలని, లక్క, మైనములను దండానికి ఉంచి గట్టిపరుస్తారని మహతీ వీణా లక్షణం కోహలీయం అనే నాట్య శాస్త్ర గ్రంధంలో వివరించబడినది.

**నారదుని గురు శిష్యులు:**

బ్రహ్మ మానసపుత్రులైన సనత్కుమారులు నారద మహర్షికి గురువులు. నారదుడు వారి వలన పరమార్థోపదేశంను గ్రహించినట్లు బ్రహ్మ వైవర్త పురాణము తెలియజేస్తున్నది.

వ్యాసుడు నారదునికి శిష్యుడు. గురువు యొక్క ఆజ్ఞ ప్రకారం భక్తిని బహు గ్రంధములుగా రచించి లోకానికందించెను. శుకుడు వ్యాసుని కుమారుడు. భాగవత ప్రచారమునకు శుకుడే మూలమనవచ్చు.

రామాయణ కావ్యాన్ని రచించుటకు వాల్మీకికి ప్రేరణ కల్గించినది నారదమహర్షియే.

సంగీత త్రిమూర్తులలో ఒకరైన సద్గురు త్యాగరాజస్వామి నారదోపాస్తి మంత్రజపం వల్ల నారదమహర్షి దర్శనం కలుగజేసి స్వరార్ణవం, వరనారదీయం అను గ్రంధాలను ప్రసాదించినారు. అందువల్ల సద్గురు త్యాగరాజస్వామి సకలలోకములకు

సద్గురువుగా సాక్షాత్తూ నారాయణ స్వరూపంగా నారదమహర్షిని కీర్తించారు.

త్యాగరాజస్వామి విరచిత నారద పంచరత్నాలలో విజయశ్రీ రాగంలో ''వర నారద'' అను కృతి యొక్క చరణంలో......................

**సకలలోకములకు సద్గురువనుచు**
**సదానేనతడనుచు హరియు**
**ప్రథమంబుగ కీర్తినొసంగెనే**
**భావుక త్యాగరాజనుత...**

అని కీర్తించెను. అనగా సాక్షాత్ శ్రీహరియే నారదుడు తన స్వరూపంగా, సకల లోకములకు సద్గురువుగా ప్రథమంగా కీర్తిని ఒసంగెనని నారద మహర్షిని గూర్చి కీర్తించారు.

**నారద భక్తి సూత్రాల ననుసరించి భక్తి, గానములకు గల సత్సంబంధము:**

నారద మహర్షి భక్తిని ''పరమ ప్రేమ రూపా'' అని నిర్వచించారు. ఇది లౌకికమైన ప్రేమకు భిన్నమైనది. అలౌకికము, నిర్వ్యాజ్యము, నిశ్చలమైనది.

లౌకికమైన కామనా భావన ప్రేమ అనబడుతుంది. దీనికి దివ్యమైన భగవత్ ప్రేమకు తారతమ్యమును పరమ అను శబ్దం సూచిస్తుంది.

భక్తి అనగా అచంచలమైన విశ్వాసము.

**ప్రేమమీర భద్రాద్రి ధాముడైన రామ విభుడు**
**కామితార్థ ఫలములిచ్చి కైవల్య మొసగ లేదా**
**ఎన్నగాను రామ భజన కన్న మిక్కిలున్నదా!**

అంటూ భద్రాచల రామదాసు భగవత్ ప్రేమ అను దివ్యానుభవం వల్ల చతుర్విధ పురుషార్థాలు సిద్ధిస్తాయనే విశ్వాసాన్ని కీర్తించినారు. నారద మహర్షి భక్తి గ్రంథమైన ''నారద భక్తి సూత్రాలు'' లో ప్రథమాధ్యాయంలో భక్తి స్వరూపము, నిర్వచనాలు, ద్వితీయాధ్యాయంలో పరాభక్తి మహత్మ్యమును, తృతీయాధ్యాయంలో భక్తి సాధనాలు, చతుర్ధాధ్యాయంలో భక్తి లక్షణాలు, పంచమాధ్యాయంలో భక్తి మహిమలను వివరించారు.

ఇందులో తృతీయాధ్యాయంలో భక్తి సాధనములను వివరిస్తూ గానాన్ని భక్తికి ఒక సాధనంగా సూచించారు.

**తస్యాః సాధనాని గాయంత్యాచార్యాః** (तस्याः साधनानी गायांत्याचार्याः)

ఆచార్య పురుషులు పరాభక్తి సాధనములను వేద పురాణాల యందు బుక్కులతో, శ్లోకములతో పాడిరి – 34 వ నారద భక్తి సూత్రము.

**అవ్యావృత భజనాత్** (अव्यावरिता भजनात) – 36 వ నారద భక్తి సూత్రము.

**లోకేపి భగవద్గుణ శ్రవణ కీర్తనాత్** (लोकेपि भगवाद्गुणा श्रवना कीर्तनात) – 37 వ నారద భక్తి సూత్రము.

భజనం అనగా భగవంతుని పట్ల ప్రేమపూర్వకంగా చేసిన సేవ.

భక్తికి కార్యరూపము భజనం. భక్తి అంతరంగానికి సంబంధించినది. భజన బాహ్య వ్యవహారము. భజన విశిష్టతను త్యాగరాజ స్వామి ఎన్నో కృతులలో వివరించారు.

**భజన పరులకేల దండపాణి భయము మనసా**

సురటి రాగం – రూపక తాళం

**భజన సేయరాదా**

అఠాణా రాగం – రూపక తాళం

**భజన సేయవే**

కళ్యాణి రాగం – రూపక తాళం

త్యాగరాజస్వామి తోడి రాగంలో రచించిన కద్దను వారికి అను కృతి యొక్క చరణాన్ని పరిశీలించినట్లయిన

**''నిద్దుర నిరాకరించి, ముద్దుగ తంబూర బట్టి**
**శుద్ధమైన మనస్సుతో సుస్వరంతో**
**పద్దు తప్పక భజియించే భక్తి పాలనము సేయు**
**తద్దయ శాలివి నీవే త్యాగరాజ సన్నుత''**

ఈ చరణంలో త్యాగరాజస్వామి నిద్దుర నిరాకరించి, ముద్దుగ తంబుర బట్టి, సుస్వరంతో కేవలం పాడుకోమని చెప్పలేదు.

శుద్ధమైన మనస్సుతో సుస్వరముతో పద్దు తప్పక భజియించు అని అన్నారు.

తైలధారా స్వరూపమైన భక్తి / భగవద్సేవకు సాధనం సుస్వర సంగీతంగా సూచించారు. శ్రవణ కీర్తనాదులు రెండింటికీ సంగీతంతో సంబంధం కలదు.

**''నాహం వసామి వైకుంఠే, నయోగి హృదయే రవౌ**
**మద్భక్తా యత్ర గాయంతి తత్ర తిష్ఠామి నారదా!''**

नाहम वसामी वैकुंठे नयोगी हृदये रवौ
मद्भक्ता यत्र गायन्ती तत्र तिश्टामि नारदा

అంటూ గానం యొక్క మహాత్మ్యమను సాక్షాత్తు విష్ణుమూర్తి నారదునితో స్వయంగా వివరించాడు.

కీర్తనం ద్వారా భగవంతుని సేవించడం వల్ల మాత్రమే కాక వేద పురాణ ఆగమ శాస్త్రాలలో చెప్పబడిన భాగవత కథలతో కూర్చబడిన సంకీర్తనలను శ్రవణం చేయడం కూడా భక్తి సాధనమే. కీర్తనము, శ్రవణము అనునవి భాగవతంలో చెప్పబడిన నవ విధ భక్తిమార్గములలో కూడా కలవు. శ్రవణ కీర్తనాదులతో భగవద్భక్తిని సాధన చేసి తరించిన ఎందరో మహానుభావులను సద్గురు త్యాగరాజ స్వామి కీర్తించారు.

**పతిత పావనుడనే పరాత్పరుని గురించి**
**పరమార్థమగు నిజమార్గముతోను**
**పాడుచును సల్లాపముతో స్వరలయాది**
**రాగములు తెలియు వారెందరో మహానుభావులు**

పారమార్థిక జ్ఞాన మార్గమైన భక్తి విషయాలను సల్లాపములలో అనగా చర్చించుకుంటూ ఆ దివ్య అనుభవాన్ని స్వరలయ జ్ఞానంతో గానం చేసే వారెందరో మహానుభావులు అని కీర్తించారు. ఈ చరణం యొక్క భావం ''తస్యాః సాధనాని గాయంత్యాచార్యాః'' (तस्याः साधनानी गायांत्याचार्याः) అను నారద భక్తి సూత్రానికి సమాన అర్థంలో ఉన్నది.

స్వతస్సిద్ధంగా మానవ హృదయమందలి చైతన్య ఆనంద వికాసములను ఉత్తేజితం చేయగల రాగ జ్ఞానంతో కూడి భక్తితో గానం చేసిన వాడు జీవన్ముక్తుడు కాగలడని వివరించారు.

**వైదిక గానం - లౌకిక గానం :**

''నారదీయ శిక్ష'' సామవేద సంగీతానికి,

లౌకిక సంగీతానికి నడుమ వారధి.

**"సామవేదేతు వక్ష్యామి స్వరాణాం చరితం యధా**
**అల్ప గ్రంధం ప్రభూతార్ధం శ్రవ్యం వేదాంగ ముత్తమం"**
सामवेदेतु वक्षयामी स्वराणाम चरितम यधा
अल्पग्रंधाम प्रभूतार्धाम श्रवयम वेदांग मुत्तमम

సామవేద స్వరాల చరిత్ర గల ఒక చిన్న గ్రంధము ఒక వేదాంగము. నారదీయ శిక్షాగ్రంధంలో షడ్జ, మధ్యమ, గాంధార గ్రామాల గూర్చి వివరణ కలదు.

**షడ్జ మధ్యమ గాంధారౌ యో గ్రామాః ॥**
**భూర్లోకా జాయతే షడ్జః భువర్లోకాశ్చ మధ్యమః ॥**
**స్వర్గా నన్యత్ర గాంధారో నారదస్య మతం యధాః ॥**
शड्ज मध्यम गांधारौ यो ग्रामाः
भूरलोका जायाते शडजः भुवरलोकषचा मध्यमः
स्वरगा नन्यत्र गांधारो नारदस्य मतम यधाः

దీనిని బట్టి గాంధార గ్రామం స్వర్గంలో ఉద్భవించినట్లు నారదీయ శిక్ష ద్వారా తెలియబడుచున్నది. గాంధార గ్రామం దేవతలకు ప్రీతి పాత్రంగా, గంధర్వులకు నిత్య జీవనాధారంగా పేర్కొనబడినది. సామగాన స్వరాలు నేడు మనం పాడుకుంటున్న ఖరహరప్రియ రాగ స్వరాలకు సమానంలు. సంగీతము సామవేద జనితమని దీనికి మార్గసంగీతము, వైదిక గానము, గాంధర్వము అని పేరు. వాల్మీకి విరచిత రామాయణంను కుశలవులు మార్గ సంప్రదాయంలో గానం చేసినట్లు రామాయణంలో ''మార్గ విధాన సంవాద'' అను మాట ద్వారా తెలియబడుచున్నది.

నారదీయ శిక్ష షడ్జ, మధ్యమ గ్రామాల గూర్చి వివరణ చేస్తూ, మధ్యమ గ్రామం పితృదేవతలకు ప్రీతిపాత్రమైనదిగాను, యక్షుల నిత్య జీవనాధారంగా, షడ్జ గ్రామం ఋషులకు ప్రీతిపాత్రంగా లౌకిక నిత్య జీవనాధారంగా నారద మహర్షి పేర్కొన్నారు.

**లౌకిక గానము :**

శ్రీకృష్ణునికి అత్యంత ప్రీతిపాత్రమైన వాద్యము – వేణువు. వేణువులో పలికే స్వర సప్తకం సామగాన స్వరసప్తకానికి సమానం. రాధా గోపికల నృత్యాలు (రాసలీలా నృత్యాలు), విరాట కొలువులో బృహన్నల ఉత్తర కుమారికి నేర్పిన నృత్య గేయ నాటకాలు మొదలైన మహాభారత కాలం నాటి లౌకిక సంగీత వ్యాప్తికి శ్రీ కృష్ణుని (నారాయణ మూర్తిని) సదా కీర్తించే వాడు, భక్తి సూత్రాలను ప్రసాదించిన వాడు, మహతీ వీణా గానంతో నారాయణ నామ సంకీర్తన చేయు నారదుడే కారణం. దీనిని బట్టి నారదుడు వైదిక, లౌకిక సంగీతాల వారధిగా తెలియబడుచున్నది.

ఋషులకు ప్రీతిపాత్రము, లౌకిక నిత్యోప జీవనానికి ఆధారమైనది షడ్జ గ్రామంగా వివరించాడు. అటువంటి లక్ష్య సంగీతానికి లక్షణాన్ని వివరించిన నారదీయ శిక్ష, నారద మకరందము అను గ్రంధాలు ప్రామాణికములు.

సప్త స్వరాలు, మూడు గ్రామాలు, 21 మూర్ఛనలు, 49 తానాలు కలిసి స్వరమండలంగా ''నారదీయ శిక్ష''లో వివరించబడ్డాయి.

నారద మకరంద గ్రంధంలో నాదము, శృతి, స్వర, రాగ, వీణ, తాళ, నర్తనము లనబడు ఏడింటిని గూర్చి వివరించబడినది. నారదుడు రచించిన సంగీత మకరంద గ్రంథం, భారతీయ సంగీత శాస్త్రాలలో

ప్రాచీన గ్రంథం. ఈ గ్రంథంలో మంగళ శ్లోకంలో పరమాత్ముడైన పరమశివుని పట్ల అత్యంత భక్తితో చేసే గానం, చతుర్విధ పురుషార్ధ సాధకంగా వివరించారు.

**''ప్రణమ్య శిరసా దేవం శంకరం లోక శంకరం**
**సంగీత శాస్త్రం సంగృహ వక్ష్యే లోక మనోహరం**
**ధర్మార్ధ కామ మోక్షాణా మిదమేవ సాధనం''**
प्राणमया षिरसा देवम षंकरम लोक षंकरम
संगीत षास्तरम संग्रूह वक्षे लोक मनोहरम
धर्मार्धा कामा मोक्षाणा मिदमेव साधनम

భక్తితో కూడిన గానం చతుర్విధ ఫలాలను ఇస్తుందని దీని భావం.

**నారదోపాస్తి మంత్రము - త్యాగరాజస్వామికి నారద గురు దర్శనం:**

సద్గురు త్యాగరాజ స్వామి తన గురువైన రామకృష్ణానందుల వారిచే నారదోపాస్తి మంత్రమును పొంది అనుష్టానం చేయగా నారద మహర్షి దర్శనాన్ని పొంది వారి ద్వారా స్వరార్ణవం, వరనారదీయమను గ్రంధాలను వరంగా పొందిరి. అందు స్వరార్ణవం అనునది పరమేశ్వరుడు పార్వతీ దేవికి ఉపదేశించిన సంగీత మంత్ర శాస్త్ర గ్రంధము. స్వరార్ణవం గూర్చి సద్గురు త్యాగరాజ స్వామి శంకరాభరణ రాగంలో ''స్వరరాగ సుధాయుత భక్తి'' అను కృతిలో ప్రస్తుతించారు.

**రజిత గిరీశుడు నగజకుఁ దెల్పు**
**స్వరార్ణవ మర్మములు**
**విజయము గల త్యాగరాజు కెఱుకె**
**విశ్వసించి తెలుసుకొ! ఓ మనసా!**

సంగీత రహస్యములను అనేకము లోకమునకు అనుగ్రహించుటకు పరమేశ్వరుడు పార్వతీ దేవికి ఉపదేశం చేయగా, ఆ సంప్రదాయములను నారద గురుస్వామి అనుగ్రహముచే త్యాగరాజస్వామి ఎరిగి యుండి స్వర రాగముల ద్వారా అమృత మయమైన సంగీతము పరమేశ్వరుని భక్తి యనెడి పునాదిపై నిర్మితం కావాలి. భక్తి లేని స్వర రాగ సంచారములు జీవములేక యాంత్రికములై జీవునికి ముక్తి ఫలమును చేకూర్చ లేవను సత్యమును వెల్లడించిరి.

సప్త స్వర గృహములను బాగుగా తెలుసుకుని ఉపాసించిన అది నారద ఉపాసన అనబడునని, నారదమహర్షి దర్శనమనే దివ్యానుభవాన్ని 5 కృతులుగా గానం చేసారు సద్గురు త్యాగరాజ స్వామి. అవి నారద పంచరత్నములుగా సుప్రసిద్ధములు.

**నారద పంచరత్నములు**

1. శ్రీనారద నాద సరసీరుహ భృంగ – కానడ రాగం
2. వర నారద – విజయశ్రీ రాగం
3. నారద గురుస్వామి – దర్బార్ రాగం
4. నారద ముని – పంతువరాళి రాగం
5. శ్రీనారద మౌని గురురాయ – భైరవి రాగం

ఈ కృతులలో నారద మహర్షిని సద్గురు స్వరూపంగా నారాయణునికి అభేదంగా, ఆతని స్వరూప, స్వభావ వైభవాలను కీర్తించినారు.

నారాయణుని ఏకవింశతి అవతారాలలో ఒకటైన నారద విభూతి....

భక్తి సంగీతాల వారధి.

★ ★ ★

# 'నాదసుధార్ణవుడు'

దండిభొట్ల V. J. లక్ష్మి
హైదరాబాద్.

దక్షిణ భారతదేశం లో, సంగీతం అన్ని మూలల నుండి మద్రాస్ చేరుకొనే పరిస్థితి ఉన్న నేపధ్యం లో, సంగీత సద్గురు త్యాగరాజ స్వామి ప్రధమ శిష్యులైన మానంబు చావడి వెంకట సుబ్బయ్య గారు, వారి శిష్యులైన సుసర్ల దక్షిణామూర్తి గారు, వారి శిష్యులైన పారుపల్లి రామకృష్ణయ్య పంతులు గారు సంగీత విద్యాభ్యాసమును గురుకుల పద్ధతిలో మొదటిసారిగా విజయవాడ (ఆంధ్రప్రదేశ్) లో స్థాపించిరి. సంగీత ఇంగితాలు నేర్పిన గురువుగారు శ్రీ పారుపల్లి వారి బాటలో నడుస్తూ, విజయవాడ పీఠం వొదిలి పోకుండా నాటి నుండి నేటి వరకు కూడా ఎందరో సంగీత కోవిదులకు శిక్షణ ఇస్తూ, వారిని తీర్చిదిద్దిన గురువుగా నేటికీ 97 వసంతాలు పూర్తి చేసుకొని ప్రకాశిస్తున్న వారు మన వయొలిన్ విద్వాంసులు, ''నాద సుధార్ణవ'' Dr.అన్నవరపు రామస్వామి గారు. గాయక సార్వభౌమ శ్రీ పారుపల్లి రామకృష్ణయ్య పంతులు గారు విజయవాడ లో నాటిన సంగీత వటవృక్షం నుండి ఉద్భవించిన సాటిలేని మేటి వయొలిన్ బ్రహ్మ మన అన్నవరపు రామస్వామి గారు.

సంగీతాన్ని పవిత్ర ఉపాసనా విద్యగా అభ్యసించి, ఉత్తమ వ్యక్తిత్వాన్ని కలిగి, విద్యకి వ్యక్తిత్వానికి పొందిక సాధించిన ఆదర్శ మూర్తులు. విద్యా ప్రసరణ తో పాటు సమాజసేవాంకితమైన దృష్టితో ఎందరికో స్ఫూర్తినిచ్చి, సంగీత కోవిదులను తీర్చి దిద్దిన వీరు, గురువులకు గురువుగా ప్రకాశిస్తున్నారు. గురు పరంపరా సంప్రదాయంతో గురు స్మరణను మరువని వీరు, గురు భక్తి వైభవాన్ని నేటి తరానికి బోధిస్తున్నారు. వయొలిన్ వాయించడంలో ఆయనది విశిష్ట శైలి.

బాల మురళి, M S. సుబ్బలక్ష్మి, సెమ్మంగుడి, G N B, చెంబై వంటి మహా విద్వాంసుల వారి కచేరీలకి వయొలిన్ సహకారాన్ని అందించారు అన్నవరపు వారు. ఈ ఏడు దశాబ్దాలుగా, తెలుగు నాట సంగీత రంగంలో రామస్వామి గారి వయొలిన్ పాత్ర విశిష్టమైనది. అంతటి విద్యా పటిమతో, నాద మాధుర్యంతో వయొలిన్ వాయించుట లో తనదైన ప్రత్యేక శైలి కలిగి మన్ననలు అందుకున్న వ్యక్తి శ్రీ అన్నవరపు వారు.

సంగీతమే వారి లోకం. సంకల్ప సిద్ధులు, స్థిత ప్రజ్ఞులు. తాను నేర్చిన విద్యను, అరమరికలు లేకుండా వారి గురువుగారి బాటలోనే నడిచి, ప్రతి ఫలాపేక్ష లేకుండా, మర్మములెల్ల బోధించిన సద్గురువు. వందన, శ్రీ దుర్గ వంటి రాగాల సృష్టి కర్త. పలు తాన వర్ణములు, కీర్తనలు, జన రంజకముగా రచించి వాగ్గేయకారులు అనిపించుకున్నారు. ముక్తాయిల రూపకల్పనలో వారి మేధా శక్తి అపారమైనది. రామ స్వామి గురువు గారి ప్రతీ కదలిక ఒక పాఠం, ప్రతీ

భావం ఒక సందేశం అని చెప్పవచ్చు. సంగీతవిద్య సంపాదించడం లో, జీవితం లో ఎప్పుడూ సంతృప్తి చెందకూడదని వారు చెప్తుంటారు.

సాక్షాత్తు సరస్వతీ రూపమైన మంగళంపల్లి బాలమురళి కృష్ణ గారితో, అన్నగారు అని పిలిపించుకునే గౌరవం సంపాదించుకున్న విద్వాంసులు అన్నవరపు గారు. వీరి వ్యక్తిత్వం వారికి వొచ్చిన బిరుదులను బట్టి కొలవలేనిది. 20వ శతాబ్దపు సంగీత ప్రపంచాన్ని తన నాదసుధలతో ముంచెత్తటానికి మన ముందు పురుష రూపంలో ఆవిర్భవించిన సరస్వతి మూర్తి ఆయన. ఎదమీద వాయులీనాన్ని ఆనించి కమానుతో తీగల్ని మీటుతూ, వేళ్ళతో స్వరాలను పలికించే ఈ నాద సుధార్ణవుడు, తను విహరించే నాద వీధుల్లోకి శ్రోతలను కూడా తీసుకువెళ్లి విహరింప చేసే ఉన్నత స్థాయి విద్వాంసులు.

భగవంతుడు ఇచ్చిన జీవితాన్ని ఆనందంగా గడపటానికి శారీరక ఆరోగ్యం, బలం అవసరం. అంతకంటే ఎక్కువ మానసిక ఆరోగ్యం, ఆటుపోట్లకు ప్రభావితం కాని చిత్త స్థైర్యం, ప్రలోభాలకు చలించి పోకుండా ఉండే మనోనిగ్రహం లాంటి శ్రీరామ పరివార లక్షణాలన్నీ వారి నాద తపస్సు ద్వారా రామస్వామి గారి సొత్తుగా మారాయి. తన ఈ సుదీర్ఘ సంగీత ప్రయాణానికి, ఈ స్థాయి కి కారణం తన గురువుల కృప మాత్రమే అని చెప్పే వినమ్ర హృదయం వారిది. "మీ ఆరొగ్య రహస్యం ఏంటి గురువుగారు?" అని అడిగితే, ఎలాంటి కోరికలు లేకపోవటం, ఫలాపేక్ష లేకుండా ఇతరులకు సహాయం చేయటం అన్న వారి పలుకులు అందరికి ఆదర్శ మార్గదర్శకాలు.

మా అన్న గారు, ఏడూ ఎనిమిది బాణీలు అవలీలగా వాయిస్తారు అని గర్వంగా చెప్పేవారట బాలమురళి వారు. విజయవాడ A I R లో నిలయ విద్వాంసులుగా పని చేసే రోజుల్లో, కార్యాలయం బైట ఉన్న సెక్యూరిటీ ఉద్యోగిని కూడా ఎంతో ఆప్యాయంగా పలకరించటం వింటే గురువుగారి సమానత్వ భావం కనిపిస్తుంది. A I R లో, తన శిష్యులకు, విద్యతో పాటు చాలా మందికి ఉద్యోగాలు వేయించటం, వారి జీవనోపాధికి సహాయ పడడం, ఆయనలోని గొప్ప గుణాలు. బాల మురళి, M S, G N B , సెమ్మంగుడి, చెంబై, మహాలింగం మొదలగు విద్వాంసులతో కచేరీలు చేసేటప్పుడు, వారి వారి మనోధర్మానికి, రాగ భావాలకు, ఎవరి బాణీలకు తగ్గట్టుగా వారికి వయోలిన్ సహకారం అందించిన విద్వాంసులు అన్నవరపు గారు.

గురువు శిష్యుడికి ఒక విషయం చెప్పారంటే, అందులో ఎంతో అంతరార్థం దాగి ఉంటుంది. గురువు మనసు మహా సముద్రం, దాని లోతు ఊహించటం కష్టం. అనుభవం ద్వారానే తెలుస్తుంది. ఆ స్థాయికి చేరుకునే వరకు గురువుని గట్టిగ నమ్మాల్సిందే, అనుసరించాల్సిందే. అప్పుడే విద్య సరైన కోణంలో అబ్బుతుంది – ఇదే అన్నవరపు గారి తొలి అనుభవ పాఠం.

పారుపల్లి గురుకులం నుండి ఉద్భవించిన

శిష్యులందరిలోనూ ఉత్తమ విద్యార్థి అనిపించించుకున్న రామస్వామిగారు, ఆ బిరుదులు, ప్రశంసలు నిలబెట్టుకోవటానికి మాత్రం ఎంతో కష్టపడాల్సి వొచ్చింది అంటారు. అందువల్లే గురువుగారి దగ్గర ఎప్పుడు మాట పోగొట్టుకోలేదు అంటారు. వృత్తి అంటే కేవలం జీతం కోసం చేసే పని కాదు. పనిని దైవంగా చూడాలి, సమయ పాలన కచ్చితంగా ఆచరించాలి, సంస్థను నమ్ముకొని విధి నిర్వహణ చేస్తే దాని ఫలితం అవసరమైనప్పుడు అందుతుంది. ఆ విధానమే నన్ను కాపాడింది అంటూ, రేడియో అన్న పేరు వినపడినప్పుడల్లా జ్ఞాపకాల లోగిలిలోకి తొంగి చూస్తారు రామస్వామి. ఆకాశవాణి ఆయనకు జీవనాడి.

బాల మురళి గారి కచేరి అంటే, వాద్య సహకారం అందించే కళాకారులకు మనసులో కొంచెము భయం మొదలవుతుంది. కచేరి ప్రారంభించాక, అప్పటికప్పుడు బాల మురళి చేసే ప్రయోగాలు, రాగ విన్యాసాలను అందుకోలేక ఇతర కళాకారులు నానా తంటాలు పడేవాళ్ళు. కానీ, రామస్వామికి, బాలమురళి గారి ఆగడాలను మరింత రక్తి కట్టించే శక్తి ఉంది. ఓ సరస్వతి మూర్తి ప్రతిభా ప్రదర్శన లో సహకారం అందించటం, మరొక సరస్వతీ మూర్తికి మాత్రమే సాధ్యమయ్యే పని.

అద్దం స్వచ్ఛంగా ఉన్నప్పుడే, మంచి ప్రతిబింబాన్ని చూపించగలుగుతుంది. గురువు కూడ, మంచి అద్దం లా ఉండాలి. లేదంటే చెప్పిన పాఠానికి, చేస్తున్న పనికి పొంతన కుదరక శిష్యులకు తప్పు సందేశం అందుతుంది. అందుకే గురువు, అన్ని సమయాల్లో గురువుగానే ఉండాలనేది రామస్వామి గారి సిద్ధాంతం. గ్రహ వీక్షణ కన్నా సద్గురువు అనుగ్రహ వీక్షణ శిష్యులకు ఎంతో అవసరం. ఎల్లలెరుగని సాధన, ఆ లక్ష్య సాధన పట్ల చిత్త సుద్ధి, పట్టు సడలని ఆత్మ విశ్వాసం, అవరోధాలను ఎదురిచే ధీరత్వం, మార్గం తప్పని ధర్మ దీక్ష, అచంచలమైన గురు భక్తి, మచ్చ లేని నడవడిక, మసి అంటని వ్యక్తిత్వం, ఈ సమున్నత లక్షణాలే సోమవరప్పాడు రాముడిని ఆధునిక వాయులీన సామ్రాజ్య చక్రవర్తి గా, వాయులీన విశ్వ శాసన కర్త గా, Dr. అన్నవరపు రామస్వామిగ చేశాయి.

శిష్యులు గురువుగారు అంటూ, అడుగుడుగునా దండాలు పెడుతున్నా, తానుమాత్రం ఇప్పుడిప్పుడే సంగీత శిక్షణ ప్రారంభించినట్లుగా, బుద్ధిగా రామునిలా కూర్చొని, వయోలిన్ని గుండెకు హత్తుకుని తొలి ప్రయత్నం చేస్తున్నాడు అనిపించేలా ఉన్న ఈ 98 ఏళ్ల రామునికి శతకోటి వందనాలు. ఈ మహానుభావుడు తన జీవితాన్ని ఎంతో సొగసుగా మలచుకొని అందరి శ్రేయస్సును కాంక్షించడమే కాకుండా, గురుభక్తికి ఉదాహరణగా, ప్రశాంతమైన, సంతృప్తికరమైన జీవితాన్ని గడపడం కూడా సాధ్యమైంది. దీనికి కారణం సంగీత సరస్వతీ కటాక్షం, గురుదేవులు పారుపల్లి రామకృష్ణయ్య పంతులు గారి అనుగ్రహం అపారంగా ఆయనపై ఉండటమే.



## Bharat Ratna Musicians – 2

# BHARAT RATNA Pandit Ravi Shankar

### (Star Maestro)

**Cdr G. Sriramarao,** I.N(Retd)

ఈ శీర్షికలో రాబోయే సంచికలలో గానకళ పాఠకులకు ప్రముఖ సంగీత విద్వాంసులపై భారతదేశంలో వెలువడిన తపాలా బిళ్ళలు మరియు కవర్లు, ఇతర ముఖ్యమైన అంశాలను సచిత్రమాలికగా మనకు అందజేయబోతున్న Cdr G. శ్రీరామారావు (విశ్రాంత ఉద్యోగి) జాతీయ స్థాయిలో పేరొందిన స్టాంపులు, నాణేలు తదితర అమూల్యవస్తువుల సేకరణాభిలాషి.

ప్రత్యేకంగా భారతీయ సంగీతానికి సంబంధించిన కళాకారులపై వెలువడిన పై విషయాలను సేకరించి, పలు పట్టణాల్లో ప్రదర్శనలను ఏర్పాటు చేసిన ఔత్సాహికులు. భారత నావికాదళంలో కమిషన్డ్ అధికారిగా 1967 నుండి 1993 వరకూ కమెండర్ హోదాలో పనిచేసినవారు. సంగీతాభిరుచి కలిగి 1990-96 ప్రాంతాలలో కులపతి ఐ.వి.యల్. శాస్త్రి గారి మార్గదర్శకత్వంలో గురువులు శ్రీ వి.వి.వి. శంకరం వద్ద సంగీత విద్యనభ్యసించి, డిప్లమో పొందారు.

ఈ సేకరణ క్రమంలో 4000 స్టాంపులు, 200 నాణేలు, 180 కాగితపు కరెన్సీ, సంగీతానికి సంబంధించినవి సంపాదించుటయే కాకుండా ప్రపంచవ్యాప్తంగా 13 దేశాలలో సంగీతవిద్వాంసుల పేర నిర్వహించబడుచున్న 76 పోస్టాఫీసుల విలువైన సమాచారం కూడా వీరివద్ద ఉంది. విశాఖ మ్యూజిక్ అకాడమీ, విశాఖపట్నం వారి సంగీత కార్యక్రమాల్లో వీరి సేకరణ ప్రదర్శనను తిలకించిన పద్మవిభూషణ్ శ్రీమంగళంపల్లి బాలమురళీకృష్ణ నుండి ప్రసంశలు అందుకున్నారు. ప్రఖ్యాత మద్రాసు మ్యూజిక్ అకాడమీలో కూడా 2014వ సంవత్సరంలో వీరి సేకరణాంశాలు 4 రోజుల పాటు ప్రదర్శనకు ఉంచబడ్డాయి. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో వీరి సేవకు గుర్తింపు లభించింది.

గానకళ ద్వారా ఆ విశేషాలను అందిస్తున్న శ్రీ రామారావు గారికి ధన్యవాదాలు.

---

The following Musicians were awarded Bharat Ratna in the years indicated


| | |
|---|---|
| M.S Subbulakshmi | 1998 |
| Pandit Ravi Shankar | 1999 |
| Lata Mangeshkar | 2001 |
| Ustad Bismillah Khan | 2001 |
| Bhimsen Joshi | 2009 |
| Bhupen Hazarika | 2019 |




Bharat Ratna Award    Bharat Ratna Award (Reverse Side)

Pandit Ravi Shankar KBE, Sitar Maestro was an  Indian Musician and a composer of Hindustani classical Music. He was the best-known proponent of the Sitar in the second half of 20th century and influenced many other musicians throughout the world.

Born on 7 April 1920 in Varanasi. He was the first Instrumentalist to be honoured with Bharat Ratna, India's highest civilian award in 1999. He was also member Parliament, Rajya Sabha from 12 May 1986 till 11 May 1992. He spent his youth as dancer touring India and Europe with the dance group of his brother Uday Shankar. He gave up dancing in 1938 to study Sitar playing under court musician Allauddin Khan. After finishing his studies in 1944, Shankar worked as a composer, creating the music for Apu Triology, by Satyajit Ray, and was music director of All India Radio, New Delhi from 1949 to 1956.



In 1956 Shankar began to tour Europe and the Americas playing Indian Classical Music and increased its popularity there in the 1960s through teaching, performance, and his association with Yehudi Menuhin and Beatles guitarist George Harrison.

In addition to the India's highest civilian award he received three, Grammy awards for his outstanding work. Dubbed the "Godfather of world music" by George Harrison of the Beatles. For the film Gandhi, he shared with George Fenton an Oscor for best original score in 1983.

George Harrison produced and participated in two record albums, Shankar Family and Friends and Festival of India, both composed by Ravi Shankar. He was posthumously awarded two Grammy awards in 2013, one for life time achievement, another for The Living Room sessions Part 1 in the world music category.

His main companion for decades was dancer Kamala Shastri . He also had a relationship with New york concert producer Sue Jones, with whom he fathered singer Norah Jones. Son 'Subho' Shankar was also a musician who often toured with him. He passed on the Baton as it were to his daughter Anushka. He died on 11 December 2012.

India post honoured him by issue of a stamp, a mixed sheeetlet with another 7 famous musicians, and a sheetlet of 8 stamps in 2016.





Rs 25 stamp on Pandit Ravi Shankar issued in 2016




First Day Cover on Pandit Ravi Shankar and Vocalist Bhimsen Joshi both Bharat Ratnas and 6 other famous musicians




A Sheetlet of nine stamps issued on Pandit Ravi Shankar



Ravi Shankar in 2011

India Post also issued a definitive stamp of Rs 3 on Pandit Ravi Shankar under the series Makers of India




In addition to Bharat Ratna and Grammy awards Pandit Ravi Shankar also received

Sangeet Natak Academy Award 1962

Padma Bhushan 1967

Sangeet Natak Fellowship 1975

Padma Vibhushan 1981

Kalidas Samman from the Govt of Madhya Pradesh for 1987-88

Raman Magsaysay award 1992

Commander of the Legion of Honour of France 2000 Honorary Knight Commander of the order of British Empire(KBE) for Services to Music 2001

Honorary member of the American Academy of Arts and Letters

Honorary Doctor of Laws from the university if Melbourne, Australia 2010

Honorary doctorates from many Indian Uniiversities

And many many more……………

## Bharat Ratna Musicians – 3

# Bharat Ratna Lata Mangeshkar

Indian Playback Singer



Bharat Ratna Award Bharat Ratna Award (Reverse Side)



Lata Mangeshkar born 28 September 1929, is an Indian Playback singer, Music Director. And producer. She is one of the best known and most respected playback singers in India. She has recorded songs in over one thousand Hindi Films and has sung songs in over thirty-six regional Indian Languages and foreign languages, though primarily in Marathi, Hindi and Bangali.



The Dadasaheb phalke Award was bestowed on her in 1989 by the Govt of India. In 2001, in her recognition of her contributions to the nation, she was awarded the Bharat Ratna, India's highest civilian honour and is only the second vocalist , after MS Subbulakshmi, and third musician after MS Subbulakshmi and Pandit Ravishankar to receive the honour. France conferred on her its highest civilian award Officer of the Legion of Honour in 2007.

Since India post normally doesn't issue stamps on living personalities no stamp has been issued on her till she died.

However for the information of readers India Post has so far issued stamps on the following personalities when they were/are alive:

1. A N Karve 1958
2. Dr S Radhakrishnan 1954
3. Dr M Visveswarayya 1955
4. Dr Rajendra Prasad 1962
5. Dr V V Giri 1975
6. Mother Teresa 1997 ( stamp and Miniature sheet)
7. Sachin Tendulkar 2013 (stamp, Miniature sheet and a Sheetlet)




S Tome E Principe, an African Island Nation close to the equator issued the above stamp, on her Birth Anniversary in 2009.

She is also called as Queen of melody, Voice of the Nation, Voice of the Millennium, Nightingale of India. She is the recipient of three National Film Awards, 15 Bengal Film Journalist' Association Awards, Four Filmfare Best Female Playback Awards, two Filmfare special awards, Filmfare Lifetime Achievement Award and many more. In 1974, she became the first Indian to perform in the Royal Albert Hall.

Meena Khadikar, Asha Bhonsle, Usha Mangeshkar, and Hridyanath Mangeshkar are her siblings of whom she is the eldest. Her best Songs on the defence forces are

Aye mere vatan ki logon…………………

Vande Mataram Vande Mataram…………..

The social media posted a Marathi song 'Aata Visavyache Kshana' sung by Lata Mangeshkar, saying the song was her last recording. The meaning of the song is 'it is time to rest now'. The song was reported to be recorded on 12 May 2019.

Prime Minister paid special tribute to the legendary , Lata Mngeshkar on her 93rd birth anniversary by remotely inaugurating an intersection in Ayodhya that has been named after the late play back singer on 29 Sept 1922. He said that the chowk will inspire the art world with its spectacular veena and 92 lotuses made of marble depicting her life journey.



The intersection on the banks of Sarayu river features a 40 feet long and 12 ft high Veena weighing 14 tons . It was inaugurated by UP Chief Minister Yogi Adityanath.

Lata Mangeshkar sang the song Aye Mere Vatan Ki Logo a famous song on the sacrifices made by the Armed Forces after 1962 Indo China conflict, music composed by C Ramachandra and the lyrics were penned by Pradeep Kumar. Lata sang the song for the first time 2 months after the Sino Indian war of 1962, on Republic Day on 26 Jan 1963 where President Dr Sarvepalli Rad-

hakrishnan and Prime Minister Jawaharlal Nehru were present. After the event Lata was informed that Nehru wanted to talk to her.

When I met Punditji I saw tears in his eyes ‘ Lata tumne aaj mujhe rula diya’, the singer said .during an event held in Mumbai to mark the 51st Anniversary of singing the song. As per news reports Nehru said ” Those who don”t feel inspired by the song don”t deserve to be called a Hindustani.” The immortal Nightingale died on 6 February 2022.



The picture of Lata Mangeshkar singing in the presence of Jawaharlal Nehru.

A design of the special stamp on Lata Mangeshkar, to be issued in 2022, but due to unknown reasons was withdrawn.




A special cover issued on Lata Mangeshkar






సంగీతలహరి, రాజమండ్రిలో
భక్తి సంగీత కచేరి చేసిన
శ్రీ భాగి నారాయణ శాస్త్రి



సంగీత లహరి రాజమండ్రి లో29.10.2023న శ్రీమతి గంటి సరోజ(భిలాయ్) గాత్రం. సరస్వతుల పార్థివ; కుందుర్తి అరవింద్ సహకారాలు. భైరవి రాగంలో లలితే ప్రధాన అంశం శ్రీరాగ వర్ణం, గజాననయుతం, సాధించెనే, నాదలోలుడై, శరశర సమర, నాదలోలుడై, నీమదిచల్లగ, రఘువీర నీసమానమెవరు, మామవ సదాజనని అంశాలు రక్తిగా వినిపించారు.

# భారతీయ సంగీత శాస్త్రములు మానవ సమాజ కళ్యాణ సోపానాలు

బూరుగడ్డ కందాళై బిందు

భారతదేశ చరిత్రలో సంగీత నాట్య శాస్త్రములకు ఎంతో విశిష్ట స్థానము కలదు. ఈ రెండింటికి సాహిత్య అనుసంధానం ఎంతో ఉంది. ఈ శాస్త్రాలు నేటికి కూడా ఆదరణలో ఉన్నవి కనుక భారతీయ సంస్కృతి అభివృద్ధి చెందుతూనే ఉంది. ఇవి వెల కట్టలేనివి. భరతుడి నాట్య శాస్త్రము (4వ శ) సంగీత నాట్య శాస్త్రముల గూర్చి ప్రాచీన గ్రంథరూపంలో భద్ర పరిచారు. ఎంతో మంది లక్ష్య లక్షణ కారులను, వారు రచించిన గ్రంధాలలోని ముఖ్య విషయములను ఆ నాట్య శాస్త్రంలో పేర్కొన్నారు.

**సంగీత శాస్త్రం :-**

శాస్త్రీయ సంగీతం 13వ శ. వరకు ఒకే పద్ధతిలో ఉండేది. ఆ తరువాత కాలక్రమేణ మహమ్మదీయుల పరిపాలన ఫలితంగా వారి సంస్కృతి సంప్రదాయాల ప్రభావం మన శాస్త్రీయ సంగీతం పై పడి ఉత్తర భారతదేశానికి హిందుస్థానీ, దక్షిణ భారతదేశానికి కర్ణాటక సంగీతం అని విభజించబడ్డాయి.

**హిందుస్థానీ సంగీతం :-**

మొట్టమొదట ఈ శాస్త్రం పర్షియన్ సంగీతంలోని ఆలోచనలతో అనుసంధానించబడింది. అమీర్ ఖుస్రో దీనికి మూల కారణం. తరువాత ఎంతో మంది ప్రముఖులు స్వర కర్తలు, తాన్సేన్, దల్పతిరాం, మీరాబాయి, బ్రహ్మానంద స్వామి, ప్రేమానంద స్వామి, మొదలైన కళాకారులు 16వ.శ వరకు పునరుద్ధరించారు. తరువాతి కాలంలో వివిధ ఘరానాలకు శైలులు ఏర్పడ్డాయి, శ్రీ విష్ణు నారాయణ్ భాత్ఖండే ఈ హిందుస్థానీ సంగీతాన్ని 4 విభాగాలుగా ఏర్పర్చి, రాగాలుగా రూపొందించి స్వరాల ఆధారంగా కొన్ని థాట్లను రూపకల్పన చేసారు. అదేవిధంగా సాహిత్యంలో ఉత్తర భారతదేశ సంప్రదాయానికి చెందిన ఎన్నో భాషలలో బందిష్లను కూర్చారు. హిందూ సంగీత విద్వాంసులను పండిట్ అని, మహమ్మదీయ కళాకారులను ఉస్తాద్ అని సంబోధించినప్పకి, హిందూ దేవతలను స్తుతిస్తూ ఉస్తాదులు, ఇస్లామిక్ పద్ధతులలో పండిట్లు రచనలు చేసేవారు పాడేవారు. 1910లో విష్ణు దిగంబర్ పలూస్కర్ ప్రత్యేకించి హిందుస్థానీ సంగీత శాస్త్రనికై గంధర్వ మహా విద్యాలయాన్ని లాహోర్లో స్థాపించారు. ఈ పాఠశాల అప్పట్లో ప్రభుత్వ పోషణ కంటే ప్రజల యొక్క విరాళాలు, సహాయ సహకారాలతో నడిచేది. విష్ణునారాయణ్ భాత్ఖండే, పటాస్కర్ గారి ప్రత్యర్ధి. హిందుస్థానీ, సంగీతంలో పండిట్స్ భీమ్ సేన్ జోషి, జస్రాజ్, గంగూభాయ్ హంగల్, రవిశంకర్, హరిప్రసాద్ చౌరాశ్య, కుమార్ గంధర్వ, అజయ్ చక్రబర్తి, ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్, బడే గులామ్ అలీఖాన్, అలీ అక్బర్ ఖాన్, గిరిజాదేవి, శ్రీ జె.వి.ఎస్. రావు మొదలైనవారు ప్రముఖులు.

ప్రప్రధమంగా చెప్పుకోదగిన కళాకారిణి హీరాబాయి బరోదేకర్. హిందుస్థానీ సంగీతాన్ని నగరాల్లోనే కాక పల్లెటూళ్ళలో కూడా ప్రచారం చేయాలనే తాపత్రయంలో ఎడ్లబండ్లలో సైతం ప్రయాణం చేసి పెట్రోమాక్స్ ఖర్చులు, అలానే కరెంటు ఉన్న చోట మైకుల ఖర్చులు తానే స్వయంగా

భరించేవారు. భారతదేశమంతా హిందుస్థానీ వినిపించాలనే తపనతో నిత్య ప్రయాణికురాలిగా ప్రయాణం చేసారు. అంజనీబాయి మల్పేకర్, కేసర్ బాయి కేర్కర్, విద్య నేర్చుకుని స్త్రీలు బయటకు వచ్చి ప్రదర్శించ వచ్చునని నిరూపించగా, ఎన్నో కుటుంబాలు తమ మహిళలను కచ్చేరిలకు పంపనారంభించాయి. అదేవిధంగా హీరాబాయి వేదిక మీద కూర్చునే పద్ధతి, కచ్చేరి ముగిసేంతవరకు ఆమె ప్రవర్తన చూసి ఉన్నత వర్గీయులు కూడా తమ కుమార్తెలను హిందుస్థానీ సంగీత కచ్చేరిలకు ప్రోత్సహిస్తూ, కచ్చేరి పద్ధతిపై తమకి ఉన్న భేద భావాలు తప్పని భావించారు. ఈ మార్పులకు కారకురాలు ఎంతో శిష్ట సమ్మతంగా ఉన్న విదుషీమణి హీరాబాయ్ బరోదేకర్. ఈమె శిష్యులందరూ మహిళలే. ఈమెను "మహారాష్ట్ర కోకిల" అని ఆనాటి సంగీత రసికులైన శ్రోతలు పిలుచుకునేవారు. కిరాణా ఘరానా కంఠమణిగా స్తుతింపబడిన ఖాన్ బహద్దూర్ ఉస్తాద్ అబ్దుల్ కరీంఖాన్ గారి వారసత్వంగా చెప్పబడుతోంది ఈమె సంగీతం. 80 వత్సరాలు దాటిన తరువాత పూణేలో హీరాబాయ్ గారికి అమృతోత్సవం చేసి "గాయన్ హీరా" అనే గౌరవ బిరుదుతో సత్కరించారు మహారాష్ట్రులు.

**కర్ణాటక సంగీతం :-**

ప్రాచీన కాలం నుండి మతంగుని కాలం వరకు భరతుని పూర్వకాలము గాను, మతంగుని కాలంనుండి కర్ణాటక పితామహులైన పురందర దాసుల కాలం వరకు మధ్యయుగం, అదేవిధంగా పురందర దాసుల వారి కాలం వరకు ఆధునిక యుగంగా విభజించారు. ఆ తరువాత కాలంలో కూడా ఎంతో మంది లక్ష్య లక్షణ కారులు ఉన్నారు.

భారతీయ సంగీత శాస్త్రం అనంతం. ప్రాచీన కాలం నుండి మతంగుడు, నారదుడు మొదలగువారు రచించిన బృహద్దేశి, సంగీత మకరందం వంటి గొప్ప గ్రంధాల నుండి శాస్త్ర విషయాలను వెలికి తీసి ఎన్నో పరిశోధనలతో నాట్య శాస్త్రమును రచించారు. భారతదేశంలో ఉన్న ఎటువంటి సంగీతమైనను కర్ణాటక సంగీతమును ఆధారం చేసుకున్నవే. మిగిలిన సంగీతాలలో యిన్ని పద్ధతులు, రాగాలు లేవు. సప్త స్వరాలు ఏడే అయినను వాటి గమకముల బట్టి రాగవిభజన, 72 మేళకర్తలు, వివిధ తాళాలు, రాగముల యొక్క లక్షణములుగా విభజించారు. ఆధునిక కాలమునందు కళలను రాజాధిరాజులు పోషించేవారు. త్యాగరాజ స్వామి, ముత్తుస్వామి దీక్షితార్, శ్యామ శాస్త్రివారు ఆధునిక కాలం వారే అయినను ప్రాచీన కాలంలోని శాస్త్రాలను అనుసరించి కర్ణాటక సంగీతమును భక్తితో, జ్ఞానముతో ఎంతో ఎత్తుకు తీసుకువెళ్లారు. రాజాస్థానాలకు, ధనముకు, పేరు ప్రఖ్యాతలకు ఆశించక కేవలం సంగీతాభివృద్ధికై కృషిచేసిన మహానుభావులు వీరు. అందులకే వీరి యుగం స్వర్ణయుగంగా చెప్పబడినది. సాహిత్యానికి ఎంతో ప్రాధాన్యతనిస్తూ చేసిన వీరి రచనలు భక్తితో ప్రతి ఒక్కరూ పాడుకునేలాగా ఉంటాయి. వీరి శిష్య ప్రశిష్యులు ఎల్లప్పుడు గురువుల వెన్నంటే ఉంటూ ఆ కీర్తనలను భద్రపరిచేవారు. ప్రస్తుత కాలంలో ఆంధ్రదేశములోని సంగీతజ్ఞులంతా ఏదో ఒక విధముగా త్యాగరాజస్వామి శిష్య పరంపరకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారు. ప్రప్రధములు మానాంబుచావడి వెంకట సుబ్బయ్య గారు, సుసర్ల దక్షణామూర్తిగారు, పారుపల్లి రామకృష్ణయ్య పంతులు గారు మొదలుకొని ఎంతో మంది విద్వాంసులు ఉన్నారు. శ్రీ మునుగంటి శ్రీరాములు

పంతులు, గాయక సమ్రాట్ శ్రీ మునుగంటి వెంకట్రావు పంతులు, శ్రీ మునుగంటి పానకాల్రావు పంతులు (స్వరవర్ణ సుధానిది రచయిత), శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు, ఫ్లూటు శ్రీమహాలింగం, శ్రీ మైసూర్ టి చౌడయ్య, శ్రీ జి.ఎన్. బాలసుబ్రహ్మణ్యం, శ్రీఅరియక్కుడి, శ్రీమహారాజపురం సంతానం, ఎమ్.ఎస్. సుబ్బలక్ష్మి గారు, ఎమ్. ఎల్ వసంత కుమారి గారు, డి.కె. పట్టమ్మాల్ గారు, శ్రీ సెమ్మంగుడి, శ్రీఅన్నవరపు రామస్వామి, శ్రీద్వారం భావనారాయణ రావు, కన్యాకుమారి గారు శ్రీమంగళంపల్లి బాలమురళీ కృష్ణ, శ్రీ ఎన్.సి.హెచ్ కృష్ణమాచార్యులు, శ్రీనూకల చిన్న సత్యనారాయణ, శ్రీ నేదునూరి కృష్ణమూర్తి, శ్రీ ఓలేటి వెంకటేశ్వర్లు మొదలైన మహానుభావులెందరో సంగీతానికి ప్రాణం పోస్తూ, లక్ష్యలక్షణ కారులుగా వారి శిష్యులను కూడా తీర్చిదిద్దారు. సంగీతాన్ని అభ్యసించి నేర్పడమే కాక దానికై అకుంఠిత కృషితో ముందు తరాల వారికి అందేలా బాటలు వేసినారు మరి కొందరు. బెంగుళూరు నాగరత్నమ్మగారు తన సొంత ఆస్థినే కాక సంగీత కచ్చేరిలలో వచ్చిన మొత్తాన్ని కూడబెట్టి తిరువయ్యార్ త్యాగరాజస్వామి సమాధి, ఆలయం నిర్మింపజేసి ఆరాధనోత్సవాలకు బాట వేసారు.

అదే విధంగా శ్రీమతి భమిడి కమలాదేవి గారు వివాహానంతరం మద్రాసు నుంచి తణుకు వచ్చారు. అంతటి విలువలు కలిగిన మద్రాసును విడిచి పెట్టినందుకు ఏమాత్రం బాధపడకుండా అప్పట్లో చిన్న నగరమైన తణుకులోనే సంగీత విద్యను నేర్పడంతో పాటుగా భారతీయ సంస్కృతి సంప్రదాయాలు, సాహిత్యము నిలపడానిక ఎంతో కృషి చేసారు, చేస్తూ ఉన్నారు. అలాగే పాలకొల్లుకు చెందిన మాండలిన్ శ్రీనివాస్ తమిళ, ఆంధ్ర రాష్ట్రాలలో విద్వాంసుడిగా బాసిల్లారు. మాండలిన్ వాద్యానికి విశేష ప్రాచుర్యం కల్పించారు.

హైదరాబాదుకు చెందిన శ్రీ ఎన్.సి మూర్తి 72 మేళకర్తలలో వర్ణాలు రచించారు. ఈతరం వారికి ఉపయోగపడే ఎన్నో సంగీత రచనలతో కూడిన పుస్తకాలను కూడా ప్రచురింపచేసారు. వృత్తిరీత్యా బరోడా విశ్వవిద్యాలయంలో అధ్యాపకత్వం, సి.ఎస్.ఐ.ఆర్ లో సైంటిస్టుగా చేసి 2000 సం॥లో ఐ.ఐ.సి.టిలో డిప్యూటీ డైరెక్టర్ గా పదవీ విరమణ చేసారు. "విశిష్టమైన మన సంగీతమునందు పరిపూర్ణ జ్ఞాన సిద్ధి నొందుటకు 72 మేళకర్తలే గురువులు" అను బాలమురళీ కృష్ణగారి మాటలకు స్ఫూర్తిగా ఎన్.సి.మూర్తిగారు జనకరాగ వర్ణ మంజరి అనే 72 మేళ కర్తలతో కూడిన వర్ణాలను రచించారు. ఘనరాగ వర్ణ పంచకం, నవ్యతాన వర్ణములు, ద్వాదశ తిల్లానామాల, నూతన కీర్తన స్వరావళి, భావ రాగ తాళ వర్ణములు మొదలైన ఎన్నో రచనలతోకూడిన పుస్తకాలను ప్రచురింపజేసారు. ఎంతో మంది శిష్యులను తయారు చేసారు.

దక్షిణ భారత దేశంలో శ్రీ అన్నవరపు రామస్వామి గారంటే తెలియని వారుండరు. ఎల్లప్పుడు గురుస్మరణతో అన్నింటా వారి గురువు గారైన శ్రీ పారుపల్లి రామకృష్ణయ్య పంతులు గారి బాటలో నడుస్తూ నడిపిస్తూ, శిష్యులందరినీ సొంత బిడ్డల కంటే ఎక్కువగా ప్రేమించి విద్యతో పాటు జీవన భృతిని కూడా చూపారు. 9పదులు దాటిన ఈ సమయంలో కూడా నిత్యయవ్వనంతో ఇంకా ఏదో నేర్చుకోవాలనే తపనతో జీవనాన్ని సాగిస్తున్నారు. ఇటీవలే పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న ఆయన యిప్పటికీ తమ శిష్యులకే కాక ఎందరో విద్యార్థులకు ఆదర్శంగా నిలస్తున్న మహానీయులు, భారతదేశం

గర్వపడే గొప్ప మహానుభావుడు శ్రీ అన్నవరపు రామస్వామి గారు.

పశ్చిమగోదావరి జిల్లా గూటాల గ్రామానికి చెందిన మరో చక్కని గురువు సయ్యద్ పాచా సాహెబ్ గారు. అతి పేద కుటుంబంలో జన్మించిన ఆయన సంగీత విద్యలో వీణ, వైయొలిన్, గాత్రం, నాదస్వరం మొదలైనవి అభ్యసించుటకు 22 కి.మీ. నడిచి వెళ్ళేవారు. సంగీతంలో మంచి ప్రావీణ్యత సంపాదించి గూటాల గ్రామ నృశింహస్వామి దేవాలయంలో నాదస్వర సేవలో ఉండే వారు. ఆ సమయంలో మద్రాసు నుంచీ కుటుంబంతో గూటాల వచ్చిన శ్రీ కందాళై శ్రీనివాసయ్యంగారు, వీరి కళను గుర్తించి తమ పిల్లలను వారి వద్ద శిష్యులుగా చేర్చారు. శ్రీనివాసయ్యంగార్ గారి యింటి వద్ద మరి కొందరు ఆసక్తి ఉన్న విద్యార్థులు చేరగా వారి యింటినే సంగీత పాఠశాలగా, ఆ తరువాత అతి తక్కువ రోజుల్లోనే ఒక కళాశాలగా ఎంతో మంది శిష్యులతో ఎన్నో కార్యక్రమాలను కూడా చేయసాగారు. శ్రీపాచా సాహెబ్ గారు అక్కడ ఒక భవనాన్ని సంగీత కళాశాల కోసం తీసుకొన్నారు. ప్రభుత్వం కూడా ఎంతో ప్రోత్సాహాన్ని అందించగా ఆ కళాశాలకు వారి యిష్టదైవం పేరున శ్రీనివాస సంగీత కళాశాలగా ఏర్పరిచారు. వారు చేసిన సేవలను గుర్తించి టి.టి.డి బ్రహ్మోత్సవాలలో అవకాశం ఇవ్వడమే కాక అన్నమాచార్యుల వారు రచించిన కీర్తనలను స్వరపరిచే అదృష్టాన్ని కల్పించారు. శ్రీ పాచా సాహెబ్ గారు 250కి పైగా సంకీర్తనలను ఏరాగంలో అయితే వారు రచించారో అదే రాగంలో స్వరపరిచారు. ఆ గ్రామానికి వీరి సేవలను గుర్తించి ఎంతో మంది విద్వాంసులు దారి ఖర్చులు కూడా ఆశించకుండా కచ్చేరీలు చేసి వెళ్ళేవారు. వీరందరూ ప్రస్తుత సమాజానికి, వ్యవస్థకు ఆదర్శప్రాయులు. ఇటువంటి కళాకారులు ఎందరో నిస్వార్థంగా అనేక సేవలను అందించి అజ్ఞాతంలో ఉండిపోయారు.

ఏలూరుకు చెందిన శ్రీమతి గుడిపాటి లలితగారు, వృత్తిరీత్యా గణితంలో అధ్యాపకురాలు. అలాగే గణిత శాస్త్రంలోనూ, సంగీతం లోనూ డాక్టరేట్ పొంది, నాలుగు భాషలలో పోస్టు గ్రాడ్యుయేషన్ చేసి సంగీతానికి అశేష సేవలందిస్తున్న మహనీయురాలు.

**ముగింపు :-**

ప్రభుత్వాలు కూడా కళారంగానికి, కళాకారులకు చేయూతనందిస్తున్నాయి. కాని, ఇది చాలదు. మరింత పట్టుగా హైస్కూల్ స్థాయినుండి విద్యార్థులకు సంగీతం పట్ల అభినివేశం కల్పించేలా పటిష్టమైన ప్రణాళిక ఉన్నప్పుడే సంగీతం వంటి కళలు మనుగడ సాగిస్తాయి. ముందు తరాలవాళ్ళు శాస్త్రోక్తంగా నేర్చుకునే ఏ కళ అయినా మానవ సమాజానికి కళ్యాణ సోపానము, మార్గదర్శకము. సంగీత, సాహిత్య, నృత్య నాటక కళలు సమాజ అభ్యున్నతకి ఎంతో దోహద పడతాయి. సమాజానికి చక్కటి సందేశాన్నిచ్చి సవ్యమైన దిశలో నడిపిస్తాయి. కళలు సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయి. గురువుల మార్గ దర్శకత్వంలో కళలను అంకిత భావంతో నేర్చుకుని భావితరాలు కళామతల్లికి సేవలందించాలి. కళలు సమసమాజ నిర్మాణానికి దోహదపడి తద్వారా శాంతి సౌభాగ్యాలు విలసిల్లి లోక కళ్యాణం సిద్ధిస్తుంది.

★ ★ ★

# సంగీత సభల కార్యకలాపములు - 'విహారి'

## శ్రీరామసమాజం, కాకినాడ
## 129 వ సంగీత హరికథా మహోత్సవాలు.







శ్రీరామసమాజం, కాకినాడవారి 129వ గణపతి సంగీత హరికథా మహోత్సవాలలో భాగంగా **మొదటి రోజు కార్యక్రమం** సాయంత్రం 5.30 గంటలకు శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి గారి శిష్యులు చక్కగా గానం చేసారు. వీరికి వయోలిన్ పై మహేంద్ర వాడ నరసింహ మూర్తి, మృదంగం పై శ్రీ ఎ. అనిల్ కుమార్ మరియు ఘటంపై సత్యవేగాదిత్య చక్కగా సహకరించారు

తరువాత 6.30 గం. లకు శ్రీమతి మొగిలిచర్ల నాగమణి, తెనాలి, వారి హరికథాగానం జరిగింది. 'దక్షయజ్ఞం' కథను జనరంజకంగా చెప్పారు. వారికి వయోలిన్ పై శ్రీ విష్ణుభట్ల శ్రీ రామచంద్ర మూర్తి, మృదంగం పై శ్రీ వారణాశి శ్రీనివాస్ చక్కటి సహకారాన్ని అందించారు.

**రెండవ రోజు కార్యక్రమం** కుమారీలు ధనశ్రీ మరియు పావని, (కోట్టై సోదరీమణులు) చెన్నై వారి గాత్ర యుగళం కాకినాడ సూర్యకళా మందిరంలో చాలా రసవత్తరంగా సాగింది.

వీరు అఠాణా రాగంలో శ్రీ మహా గణపతిం భజేహం, భైరవి రాగంలో చింతయామి, పంతువరాళి రాగంలో వాడేరా దైవము మొదలైన కీర్తనలు ఆలపించి అలరించారు

వీరికి వయోలిన్ పై కుమారి వి. గాయత్రి విభావరి, చెన్నై, మరియు మృదంగం పై శ్రీ కవిచెల్వన్, చెన్నై వారు చక్కటి సహకారాన్ని అందించారు.

**మూడవ రోజు కార్యక్రమం** S. M. సుభాని, చెన్నై, మాండలిన్ కచేరి కాకినాడ సూర్యకళా మందిరంలో జనరంజకంగా సాగింది.













వీరు కాంభోజి రాగంలో మా జానకి, అభేరి రాగంలో నగుమోము, ఖరహరప్రియ రాగంలో ప్రక్కల నిలబడి మొదలైన కీర్తనలు రసవత్తరంగా వాయించి ప్రేక్షకుల మన్ననలు పొందారు.

వీరికి వయోలిన్ పై శ్రీ పప్పు జ్ఞానదేవ్, చెన్నై, మృదంగం పై శ్రీ కె. సద్గురుచరణ్, విజయవాడ, ఘటంపై శ్రీ కె.వి. రామకృష్ణ, తెనాలి వారు చక్కటి సహకారాన్ని అందించారు.

శ్రీమతి ఆలపాటి సుభద్ర గారు, శ్రీమతి ప్రభల రాజేశ్వరి జ్యోతి ప్రజ్వలన చేసి శుభారంభం చేశారు.

**నాల్గవ రోజు కార్యక్రమం** శ్రీ వివేక్ మొళికుళమ్, చెన్నై, వారి గాత్ర కచేరి కాకినాడ సూర్యకళా మందిరంలో చాలా అద్భుతంగా సాగింది.

వీరు సౌరాష్ట్ర రాగంలో శ్రీ గణపతిని సేవింప రారే, కళ్యాణి రాగంలో నిధి చాల సుఖమా, మోహన రాగంలో రామ నిన్నే నమ్మినాను, ఆరభి రాగంలో నాద సుధా రసంబిలను మొదలైన కీర్తనలు రసవత్తరంగా పాడి ప్రేక్షకుల మన్ననలు పొందారు.




వీరికి వయోలిన్ పై శ్రీ పప్పు జ్ఞానదేవ్, చెన్నై, మృదంగం పై శ్రీ బుర్రా శ్రీరాం, చెన్నై, ఘటంపై శ్రీ కె.వి. రామకృష్ణ, తెనాలి వారు చక్కటి సహకారాన్ని అందించారు.

శ్రీ జయంతి సత్యనారాయణ శాస్త్రి, శ్రీమతి కనుమూరి రాజ్యలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేశారు.

**ఐదవ రోజు కార్యక్రమం** శ్రీమతి ఐ. శ్వేత

ప్రసాద్, హైదరాబాద్, వారి గాత్ర కచేరి కాకినాడ సూర్యకళా మందిరంలో ప్రేక్షకుల హృదయాలను ఓలలాడించింది.

వీరు నాట రాగంలో నిన్నే భజన, ఖరహరప్రియ రాగంలో ప్రక్కల నిలబడి, వలజి రాగంలో జాలంధర, మొదలైన కీర్తనలు రసవత్తరంగా పాడి ప్రేక్షకుల మన్ననలు పొందారు.



వీరికి వయొలిన్ పై శ్రీ కోలంక సాయికుమార్, హైదరాబాద్, మృదంగం పై శ్రీ ఐ. రేణుక ప్రసాద్, హైదరాబాద్, ఘటంపై శ్రీ కె.వి. రామకృష్ణ, తెనాలి వారు  చక్కటి సహకారాన్ని అందించారు.

శ్రీ ప్రతివాది భయంకర  యతీంద్ర వేంకట రఘునాథా చార్యులు, శ్రీ పి.బి అనంత్, శ్రీమతి సుధా మాడభూషి జ్యోతి ప్రజ్వలన చేశారు.

**ఆరవ రోజు కార్యక్రమం** శ్రీ అంగాడి శివప్రసాద్ మరియు బృందం, కాకినాడ, వారి 'లలిత సంగీత విభావరి' జనరంజకంగా జరిగింది. వారితోపాటు గానం చేసిన వారు శ్రీమతి మూల శ్రీలత, విజయవాడ, శ్రీమతి నవిత, కాకినాడ, శ్రీ రాజబాబు, కాకినాడ.



వీరికి కీబోర్డు పై రామారావు, విజయనగరం, వేణువు పై మల్లేశ్, విజయనగరం, తబలా పై సతీశ్, కాకినాడ, ఎలక్ట్రానిక్ పాడ్స్ పై నాని, విజయనగరం చక్కటి సహకారాన్ని అందించారు.

ఈ కార్యక్రమాన్ని గోపు విశ్వనాథ్ గారు, విద్వాన్ శ్రీ కె.వి. బ్రహ్మానందం గారు, విజయవాడ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

మునుగంటి వెంకట్రావు, గట్టి శ్రీకృష్ణ దేవరాయ వెంకట్రావు, మంతెన కృష్ణంరాజు, ములుకుట్ల నారాయణ, చావలి సూర్యకుమారి, ఆకొండి శ్రీనివాస రాజారావు అనేక  సంగీత ప్రియులు హాజరైనారు.

**ఏడవ రోజు కార్యక్రమం** యువ కళాకారుల ప్రోత్సాహ కార్యక్రమం లో భాగంగా కుమారి కొమ్మాజోశ్యుల అలేఖ, బెంగళూరు, వారి గాత్ర కచేరి ప్రతిభావంతంగా సాగింది.



వీరు రవిచంద్రిక లో నిరవధి సుఖదా, నాట స్వామినాథ పరిపాలయా సుమాం, రీతిగౌళ రాగంలో రాగరత్న మాలికచే మొదలైన కీర్తనలు రసవత్తరంగా పాడి ప్రేక్షకుల మన్ననలు పొందారు.

వీరికి వయోలిన్ పై శ్రీ తుమ్మలూరు సంపత్ కుమార్, చెన్నై, మృదంగం పై శ్రీ తాదూరి కృష్ణ వంశీ, తిరుపతి వారు చక్కటి సహకారాన్ని అందించారు.

తరువాతి కార్యక్రమం శ్రీ జొన్నలగడ్డ సత్య శ్రీరాం గాత్ర కచేరీలో గజాననయుతం, వేగవాహిని, ఎంత సౌఖ్యమని, కాపి, నీకేల దయరాదు, సరసాంగి మొదలైన కీర్తనలు గానం చేసారు.




వీరికి వయోలిన్ పై కుమారి విష్ణుభొట్ల ఎస్. పి. గాయత్రి శివాని, హైదరాబాద్, మృదంగం పై శ్రీ కొప్పరపు కృష్ణ శ్రవణ్, హైదరాబాద్; ఘటంపై శ్రీ మామిళ్లపల్లె చంద్రకాంత శర్మ, హైదరాబాద్ చక్కని సహకారాన్ని అందించారు.

శ్రీ రాయవరపు సంజీవరావు, శ్రీ ద్విభాష్యం నగేశ్ బాబు, శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి, శ్రీమతి వట్టూరి పద్మ, శ్రీ అయ్యగారి వెంకటేశ్ మొదలైన వారు జ్యోతి ప్రజ్వలన చేశారు.

**ఎనిమిదవ రోజు కార్యక్రమం** యువ కళాకారుల ప్రోత్సాహ కార్యక్రమం లో భాగంగా శ్రీ గండూరి నాగేశ్వర శర్మ, విజయవాడ, వారి గాత్ర కచేరి కాకినాడ సూర్యకళా మందిరంలో ప్రేక్షకులను అలరించింది.




వీరు హంసధ్వని రాగంలో వందేహం జగద్వల్లభం, కాంభోజి రాగంలో కైలాసనాథేన, మొదలైన కీర్తనలు రసవత్తరంగా పాడి ప్రేక్షకుల మన్ననలు పొందారు.

వీరికి వయోలిన్ పై శ్రీ తుమ్మలూరు సంపత్ కుమార్, చెన్నై, మృదంగం పై శ్రీ తాదూరి కృష్ణ వంశీ, తిరుపతి వారు చక్కటి సహకారాన్ని అందించారు.

తరువాతి కార్యక్రమం శ్రీ మహాదేవన్ శ్రీరాం, తిరువనంతపురం, గాత్ర కచేరీలో శ్రీ రాగం లో మూలధార చక్ర వినాయక, శ్రీ రమ్య చిత్తాలంకార – జయమనోహరి – త్యాగరాజు, కామజనకా – గౌళ – స్వాతి తిరునాళ్, వరాళి రాగంలో కరుణ జూడవమ్మ, గౌరిమనోహరి రాగంలో బ్రోవ సమయమిదే, సర్వలోక – హుసేని – త్యాగరాజు, గరుడగమన – సూర్యకాంతం, భద్రాచల రామదాసు మొదలైన కీర్తనలు గానం చేసారు.




వీరికి వయొలిన్ పై శ్రీ మహాదాసు శ్యామ నీలాద్రిరావు, విజయనగరం, మృదంగం పై శ్రీ మహాదాసు ఏడుకొండలు, విజయనగరం, కంజీరా పై శ్రీ ఆర్. శ్రీకాంత్, హైదదరాబాద్, చక్కని సహకారాన్ని అందించారు.

శ్రీ నూని శ్రీనివాస చౌదరి, శ్రీ బాలంత్రపు మల్లికార్జునరావు జ్యోతి ప్రజ్వలన చేశారు.

**తొమ్మిదవ రోజు కార్యక్రమం** యువ కళాకారుల ప్రోత్సాహ కార్యక్రమం లో భాగంగా మొదట కుమారి సోమయాజుల విష్ణుప్రియ ఇందిర, విశాఖపట్నం, వారి గాత్ర కచేరి ప్రోత్సాహకరంగా సాగింది.




వీరు మాయామాళవగౌళలో మూలాధార, దేవామృతవర్షిణి రాగంలో ఎవరని నిర్ణయించితిరా, అభేరి రాగంలో భజరే మానస మొదలైన కీర్తనలు రసవత్తరంగా పాడి ప్రేక్షకుల మన్ననలు పొందారు.

వీరికి వయొలిన్ పై శ్రీ సరస్వతుల పార్థివ, విశాఖపట్నం, మృదంగం పై శ్రీ పి. వి. ఎస్. బాలాజీ యువరాజ్, విశాఖ, వారు చక్కటి సహకారాన్ని అందించారు.

తరువాతి కార్యక్రమం శ్రీ ముప్పవరపు సింహాచల శాస్త్రి, గుంటూరు, హరికథాగానం అద్భుతముగా జరిగింది. వీరికి వయొలిన్ పై శ్రీ కె. టి. సుబ్బరాయన్, రాజమండ్రి, మృదంగం పై శ్రీ కోటిపల్లి సూరిబాబు, కపిలేశ్వరపురం, చక్కని సహకారాన్ని అందించారు.




శ్రీ బాలాంత్రపు మల్లికార్జున రావు, శ్రీ కె. రామకృష్ణ పరమహంస, వారి శ్రీమతి భ్రమరాంభ జ్యోతి ప్రజ్వలన చేశారు.

**పదవ రోజు కార్యక్రమం** యువ కళాకారుల ప్రోత్సాహ కార్యక్రమం లో భాగంగా మొదట శ్రీ మేదూరి శివరాం మరియు రఘురాం, ఏలూరు, (ప్రముఖ గాయకులు, విద్వాన్ శ్రీ మల్లాది నారాయణ శర్మగారి మనుమలు) వారి గాత్ర కచేరి శ్రోతలను అలరించింది.







వీరు చక్రవాకం రాగంలో గజాననయుతం గణేశ్వరం, నాట రాగంలో పవనాత్మజ, ఖరహర ప్రియ రాగంలో పాహి రామ మొదలైన కీర్తనలు రసవత్తరంగా పాడి ప్రేక్షకుల మన్ననలు పొందారు.

వీరికి వయోలిన్ పై శ్రీ సరస్వతుల పార్థివ, విశాఖపట్నం, మృదంగం పై శ్రీ సాయి కేశవ సభేశన్, విశాఖ, వారు చక్కటి సహకారాన్ని అందించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆకాశవాణి విశాఖకేంద్రం విశ్రాంత మృదంగ విద్వాంసులు డా. శ్రీ వంకాయల వెంకట రమణమూర్తిగారు, శ్రీ మల్లాది నారాయణ శర్మగారు, వీణ విద్వాంసులు శ్రీ ద్విభాష్యం నగేష్ బాబు విచ్చేసి శ్రీరామసమాజంతో తమకున్న అనుభవాన్ని శ్రీరామసమాజం వారికిచ్చిన సంగీత ప్రోత్సాహాన్ని వివరించారు.

తరువాతి కార్యక్రమంలో రెండవ రోజు కూడా శ్రీ ముప్పవరపు సింహాచల శాస్త్రి, తిరుపతి, హరికథాగానం అద్భుతముగా జరిగింది. వీరికి వయోలిన్ పై శ్రీ హెచ్.రాంచరణ్, విశాఖ, మృదంగం పై శ్రీ కోటిపల్లి సూరిబాబు, కపిలేశ్వరపురం, చక్కని సహకారాన్ని అందించారు.

శ్రీ మల్లాది నారాయణ శర్మ, శ్రీ వంకాయల వెంకటరమణ, శ్రీమతి సుభాషిణి (శుభానికేతన్, కాకినాడ) గారలు జ్యోతి ప్రజ్వలన చేశారు.

అధ్యక్షులు శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు సభకార్యక్రమాల పై సమీక్ష చేసి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యదర్శి శ్రీ మునుగంటి వెంకటరావు ఆర్థికంగా సహకరించిన వారికందరకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అన్నివిధాల సహాయం చేసిన వారికి పేరుపేరున ధన్యవాదాలు అందించారు.

శ్రీరామసమాజం శాశ్వత నిధికి తమ భర్తగారైన స్వర్గీయ వారణాసి భాస్కరరావు పేరు మీదగా ఒకలక్ష రూపాయలు అందించిన సంగీత విద్వాంసురాలు శ్రీమతి వారణాసి సత్యవాణి గారికి, వారి కుమార్తె విదుషి శ్రీమతి దేవరకొండ విజయలక్ష్మి-వారిభర్త శ్రీదేవరకొండ మురళిగారికి శ్రీరామసమాజం సభ్యులు ధన్యవాదాలు సభాముఖంగా తెలియజేశారు.

పదిరోజుల పెద్ద కార్యక్రమాలు, వర్ధిష్ణు కళాకారుల కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి.

# సరస్వతీ గానసభ సంగీతశిక్షణాకేంద్రం, కాకినాడ.





ది.13.9.2023 ఉదయం కాకినాడ లో ప్రాచీన సంగీతసంస్థ సరస్వతీగానసభ నిర్వహించనున్న సంగీతశిక్షణాకేంద్రాన్ని కాకినాడ కలెక్టరు శ్రీమతి కృతికాశుక్లా జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.

గాత్రం, వయొలిన్, వేణువు, వీణ, మృదంగం, నాట్య విభాగాల్లో ఈ శిక్షణ కు ఏర్పాటు చేశారు. సభకు అధ్యక్షత వహించిన శ్రీ కె.వి.ఎస్. ఆంజనేయమూర్తి, పూర్వ ఉపాధ్యక్షురాలు శ్రీమతి స్వర్గీయ లక్కరాజు శేషకుమారి సరస్వతీ గాన సభకు అందించిన సేవలను గుర్తు చేస్తూ ఆమె సంకల్పం కొనసాగించేందుకు కోవిడ్ తర్వాత తిరిగి పూర్తి స్థాయిలో ఈ కేంద్రం నిర్వహణ కొనసాగుతున్నదని తెలిపారు. సభలోసంస్థ చైర్మన్ కొమ్మిరెడ్డి శ్రీరామ నరసింగరావు, గౌరవ అధ్యక్షురాలు విదుషి శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి, ఉపాధ్యక్షులు శ్రీ లక్కరాజు సత్యనారాయణ, కార్యదర్శి శ్రీ పేపకాయల రామకృష్ణ, సహ కార్యదర్శి చెరుకు వాడ సత్య నారాయణ, సభ్యులు డా.ముళ్ళపూడి నాగేశ్వరరావు, వి.జగన్నాధసుబ్బారావు, సిహెచ్.సూర్యకుమారి, ఎన్.మురళి, ఎమ్.వీరభద్రరెడ్డి, బి.వి. భాస్కరరావు, కె.గోపి పల్లంరాజు, బి. జయరామ్ గోపాల్, పి. సుబ్రహ్మణ్యం, జి కాశీ విశ్వనాథం, వి. ఆనంద్, సి.హెచ్. అనిల్ కుమార్, సంగీత ప్రియులు తదితరులు ఇందులో పాల్గొన్నారు.

ఈ చక్కని అవకాశాన్ని వినియోగించుకోవాలని, మా కాలంలో లభించని అవకాశం ఇప్పటి ఔత్సాహికులకు లభిస్తున్నదని కలెక్టర్ కోరారు.





# సరస్వతీ గాన సభ, కాకినాడ, వారి 120 వ దసరా సంగీత, నృత్య నాటకోత్సవములు

సరస్వతీ గాన సభ, కాకినాడ, వారి 120 వ దసరా సంగీత, నృత్య నాటకోత్సవములలో భాగంగా మొదటి రోజు కార్యక్రమం డా. ఎస్. సౌమ్య య, చెన్నై, శాస్త్రీయ సంగీత గాత్ర కచేరి కాకినాడ సూర్యకళా మందిరంలో ప్రేక్షకులను అలరించింది.

వీరు సౌరాష్ట్ర రాగంలో 'శ్రీ గణపతిని సేవింప రారే', కళ్యాణి రాగంలో 'నిధి చాల సుఖమా', ఆనంద భైరవి రాగంలో 'హిమాచల తనయ బ్రోచుటకిది మంచి సమయమురా', మలయమారుతంలో 'మనసా ఎటులోర్తునే' మొదలైన కీర్తనలు రసవత్తరంగా పాడి ప్రేక్షకుల మన్ననలు పొందారు.




వీరికి వయోలిన్ పై శ్రీ ఎంబార్ కణ్ణన్, చెన్నై; మృదంగం పై శ్రీ డిల్లి సాయిరాం, చెన్నై; ఘటం పై సరస్వతుల హనుమంతరావు, బోడపాడు చక్కటి సహకారాన్ని అందించారు.

సరస్వతీ గాన సభ కార్యవర్గ సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేయగా, అధ్యక్షులు శ్రీ కె.వి.ఎస్. ఆంజనేయమూర్తి సభా కార్యక్రమాల తీరుతెన్నులను వివరించారు. కార్యదర్శి శ్రీ పేపకాయల రామకృష్ణ కళాకారులను పరిచయంచేశారు.

రెండవ రోజు కార్యక్రమంలో శ్రీ సజీవ్ నంబూద్రి, చెన్నై, శాస్త్రీయ సంగీత గాత్ర కచేరి కాకినాడ సూర్యకళా మందిరంలో ప్రేక్షకులను అలరించింది.




వీరు నాట రాగంలో మహాగణపతిం, మధ్యమావతి రాగంలో పాలించు కామాక్షి, అభేరి రాగంలో నగుమోము, ధర్మవతి రాగంలో పరంధామవతి, రాగం, తానం, పల్లవి మొదలైన అంశాలు రసవత్తరంగా పాడి ప్రేక్షకుల మన్ననలు పొందారు.

వీరికి వయోలిన్ పై శ్రీ మావుదూరి సత్యనారాయణ, ఆముదాలవలస, మృదంగం పై శ్రీ మహాదాసు ఏడుకొండలు, విజయనగరం, ఘటం పై శ్రీ సరస్వతుల హనుమంతరావు, బోడపాడు, చక్కటి సహకారాన్ని అందించారు.

మూడవ రోజు కార్యక్రమంలో శ్రీమతి శ్రీ విద్య జానకిరామన్, హైదరాబాద్, శాస్త్రీయ సంగీత గాత్ర కచేరి చురుకుగా సాగి శ్రోతలను అలరించింది.





వీరు నాట రాగంలో పాహిమాం శ్రీ, పూర్వికళ్యాణి రాగంలో జ్ఞానమొసగరాద, తోడి రాగంలో కద్దను వారికి మొదలైన కీర్తనలు రసవత్తరంగా పాడి ప్రేక్షకుల మన్ననలు పొందారు.

వీరికి వయొలిన్ పై శ్రీమతి దుర్గభవాని, విజయవాడ, మృదంగం పై శ్రీ మహాదాసు ఏడుకొండలు, విజయనగరం, ఘటం పై శ్రీ సరస్వతుల హనుమంతరావు, బోడపాడు, చక్కటి సహకారాన్ని అందించారు.

నాల్గవ రోజు కార్యక్రమంలో శ్రీ నటరాజ రామకృష్ణ గారి శిష్యురాలు శ్రీమతి దెందులూరి పద్మ మోహన్ గారు వారి బృందం, హైదరాబాద్, వారి ఆంధ్ర నాట్యం ప్రేక్షకులను అలరించింది.





వీరు పుష్పాంజలి తో ప్రారంభించి, మూషికవాహన, భామా కలాపం, ఓ జగజ్జనని, మొదలైన అంశాలను రసవత్తరంగా నర్తించి ప్రేక్షకుల మన్ననలు పొందారు.

ఇందులో పాల్గొన్న నర్తకి మణులు మాధురి, స్రవంతి, కల్పన, సునీల, నిఖిత.



వీరికి నట్టువాంగం ప్రముఖ నాట్య కళాకారులు శ్రీ కళాకృష్ణ, గాత్రం శ్రీమతి రమా జగన్నాథ్, వయొలిన్ పై శ్రీ మహావాది వాసు శాస్త్రి, మృదంగంపై జనార్ధన్, వీరాస్వామి సహకరించారు. నట్టువాంగం చాల రోజుల తరువాత ప్రత్యక్షంగా వీక్షించారు కాకినాడ శ్రోతలు, వీక్షకులు.

ప్రఖ్యాత హరికథాకళాకారిణి శ్రీమతి డి. ఉమా మహేశ్వరి చక్కటి విశేషమైన వ్యాఖ్యానం అందించారు. పుర ప్రముఖులు మరియు సంగీత, నాట్య ప్రియులు ఈ కార్యక్రమాలకు విశేషంగా విచ్చేయడం గమనార్హం.

మొదటి విడతగా ఈ కార్యక్రమాలు చోటుచేసు కొన్నాయి.

# గాయత్రీ మహిళా సంగీత సన్మండలి, గుంటూరు

వాగ్గేయ కార సంగీత మహోత్సవాల పేరున 7-10-2023, 8-10-2023న గుంటూరు అన్నమయ్య కళావేదిక పై నాలుగు కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీమతి పాటిబండ్ల జానకి జ్యోతి ప్రజ్వలన చేయగా 7-10-2023 ఉదయం 9 గంటలకు కుమారీలు పి.ఎల్. జయంతి, పి.ఎల్. మహితీలు గాత్రయుగళ కచేరీ కుమారి గాయత్రీవరేణ్య వయోలిన్ పై, చి. పి.వి.యస్. బాలాజీ యువరాజ్ మృదంగంపై సహకరించగా జరిగింది.






సాయంత్రం శ్రీమతి ఎ. హైమావతి జ్యోతి ప్రజ్వలన చేయగా విద్వాన్ శ్రీ డి.వి. మోహనకృష్ణ గాత్ర సంగీత సభ సర్వశ్రీ పి. నందకుమార్, పి. జయభాస్కర్, ఎమ్. హరిబాబు (ఘటం) వాద్య సహకారాలతో జరిగింది.

8-10-2023న ఉదయం కార్యక్రమంలో డా. సి. పద్మావతి జ్యోతి ప్రజ్వలన చేయగా చి. రాచకొండ ఫణితేజ వేణుగాన కచేరీకి పి.ఎల్. జయంతి, సి.హెచ్. సూర్య వాద్య సహకారాలు అందించారు. ముఖ్య అతిథి జస్టిస్ బోప్పూడి కృష్ణమోహన్ విచ్చేసారు.

సాయింత్రం కార్యక్రమంలో శ్రీమతి పులికొండ శ్రీవల్లి జ్యోతి ప్రజ్వలన చేయగా 'సంగీత సేవారత్న' శ్రీ మోదుమూడి సుధాకర్ గాత్ర సంగీత సభ శ్రీమతి మంథా శ్రీరమ్య, శ్రీ పి.ఎస్. ఫల్గుణ్, శ్రీ ఎ. హరిబాబు వాద్య సహకారాలందించగా జరిగింది.






ముఖ్య అతిథులు శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ, శ్రీ పులికొండ పెద్దయ్య, డా. బి. రాజేష్. కార్యదర్శి శ్రీమతి ఎం.వై. శేషరాణి కార్యక్రమం జయప్రదంగా నిర్వహించారు. సంస్థ సభ్యులందరూ పాల్గొన్నారు.

# విశాఖ మ్యూజిక్ అకాడమీ - విశాఖపట్నం భారతరత్న యమ్మెస్ సుబ్బులక్ష్మి ఎండోవ్ మెంటు అవార్డు

విశాఖ మ్యూజిక్ అకాడమీ తన నెలవారీ సంగీత సభలలో భాగంగా స్థానిక కళాభారతి (ఏ.సి) ఆడిటోరియంలో తే.24.09.23ది సాయంత్రం విదుషి శ్రీమతి వసుధరవి (చెన్నయి) గారి గాత్రసంగీత సభను ఏర్పాటు చేసింది. అంతేకాకుండా అకాడమీ ప్రతియేటా క్రమం తప్పక అందజేస్తున్న భారతరత్న యమ్మెస్ సుబ్బులక్ష్మి ఎండోవ్ మెంటు అవార్డు ను శ్రీమతి వసుధరవి గారికి ఈ యేడాదికిగాను అందజేసి సత్కరించింది. గాత్రసభకు ముందు అవార్డు ప్రదానోత్సవసభ, శ్రీ వి. యస్. యన్ మూర్తి “క్షోణితలంబు నెన్నుదురు సోకగ” అన్న సరస్వతీ ప్రార్థనతో ఆరంభమైంది. ఈ సభను అకాడమీ ఉపాధ్యక్షులు శ్రీ బి.ఎ. రాజారావు నిర్వహించగా, ఛీఫ్ పాట్రన్ డా. యస్. విజయకుమార్, కార్యదర్శి యమ్మెస్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు డా. పేరాల బాలమురళీకృష్ణ, కోశాధికారి శ్రీ వి. చంద్రశేఖర్, పాల్గొన్నారు. అవార్డు పూర్వాపరాలను తెలియజేసిన అనంతరం శ్రీమతి వసుధరవి ప్రత్యేక ఆసనం గ్రహించిన అనంతరం, అకాడమి మహిళాసభ్యులు శ్రీమతి పద్మిని శ్రీరంగం, మరియు శ్రీమతి సుభద్ర గారలు వసుధరవిగారిని చందన కుంకుమాదులు మరియు పుష్పమాలతో సత్కరించగా వేదికపై పెద్దలు శాలువ, చందనమాల, గులాబీమాలలు, జ్ఞాపిక మరియు ప్రఖ్యాపనపత్రాలను అందజేశారు. ఈ అవార్డుకు తన తలిదండ్రులైన డా. రాంభట్ల కృష్ణారావు, శ్రీమతి బాలాత్రిపురసుందరి జ్ఞాపకార్థం ఆర్థిక సహాయమందించిన ప్రొ. ఆర్. వెంకటరావుగారి సోదరి శ్రీమతి పద్మిని శ్రీరంగం 10,000/- నగదు బహుమానాన్ని అందించారు.

తరువాత ఆరంభమైన శ్రీమతి వసుధరవి గారి గాత్రసంగీత సభ ఆసాంతం రసమయభరితంగా సాగింది. వరుసగా ఖమాస్ రాగంలో దారువర్ణం, చామరం రాగంలో “సిద్ధివినాయకం”, లలిత రాగంలో “నన్ను బ్రోవు లలిత”, జగన్మోహిని రాగంలో “శోభిల్లు సప్తస్వర”, ముఖ్యాంశంగా కల్యాణిరాగంలో “ఏ తావునరా” అన్న కీర్తనలు శ్రావ్యంగా వినిపించి, మీరాభజన్, బేహాగ్ రాగంలో “చందమామరావో”, సింధుభైరవి రాగంలో జావళి “మోసజేసెనే” అంశాలతో సభను ముగించారు గాయని. చామరం, లలిత, కల్యాణి రాగాలాపనలు, నెరవల్ మరియు పసందైన స్వరకల్పనా చాతుర్యం, శ్రోతలను అలరించాయి. మంచిగాత్రసౌలభ్యం, చిక్కనైన సంగీతజ్ఞానం, పరిపూర్ణమైన సాహిత్య అవగాహన, మనోధర్మం కలిగిన శ్రీమతి వసుధరవి రసజ్ఞులను పూర్తిగా మైమరపింప జేశారనడంలో అతిశయోక్తిలేదు.

వాయులీన సహకారమందించిన శ్రీమతి మంథాశ్రీరమ్య సహకారవాద్య ధర్మాన్ని పూర్తిగా పాటిస్తూ, తగినరీతిలో తన రాగాలాపనలతో స్వరప్రస్తారంతో సభను రక్తికట్టించారు. మృదంగంపైన శ్రీ పారుపల్లి ఫల్గుణ్, మోర్సింగ్ పై శ్రీ జి. వెంకటేశ్, ఎక్కడ అనుసరించాలో, ఎక్కడ స్వీయప్రతిభప్రదర్శించాలో గుర్తించి తమతమ వాద్యాలపై అనుసరిస్తూ ప్రధాన గాయని ప్రశంసలనందుకుంటూ దీటైన లయవిన్యాసాన్ని

అందించి శ్రోతల కరతాళధ్వనులనందుకున్నారు.

కార్యక్రమారంభంలో శ్రీ వి.యస్.యన్. మూర్తి సన్మానకార్యక్రమ నిర్వహణ, కళాకారుల పరిచయాలు చేయగా, డా. పేరాల బాలమురళీకృష్ణ అంతమందు అంశాల విశ్లేషణల ముక్తాయింపుతో, అవార్డుకోసం ఆర్థిక సహాయమందించిన ప్రొ. ఆర్ వెంకటరావుగారికి ధన్యవాదాలు సమర్పించగా, విశాఖ రసజ్ఞులకు మంచి సంగీతాన్ని విన్న అనుభూతిని అందించింది అకాడమీ.

వియెస్సెన్మూర్తి
విశాఖ మ్యూజిక్ అకాడమీ

# విశాఖ మ్యూజిక్ అకాడమీ - విశాఖపట్నం డా. నేదునూరి కృష్ణమూర్తి ఎండోవ్ మెంట్ అవార్డు

విశాఖ మ్యూజిక్ అకాడమి సంగీతకళానిధి డా. నేదునూరి కృష్ణమూర్తి గారి పేరిట ఏర్పాటుచేసిన అవార్డును గతకొన్ని సంవత్సరాలుగా లబ్ధప్రతిష్ఠులైన సంగీతజ్ఞులకు సమర్పిస్తూ, ఈ ఏడాదికిగాను విశాఖకు చెందిన గాత్ర విద్వాంసురాలు శ్రీమతి లలిత చంద్రశేఖర్ గారికి సగౌరవంగా అందించింది.

ఈ సందర్భంగా స్థానిక కళాభారతి ఆడిటోరియంలో నేదునూరి జన్మదినమైన 10.10.23 నాటి సాయంత్రం ఆమెకు అవార్డు ప్రదానోత్సవం తదుపరి ఆమె గాత్రసంగీత సభలను అకాడమీ ఏర్పాటు చేసింది. “మాతాశారద చంద్రబింబవదనా” అంటూ శ్రీ వి.యస్.యన్. మూర్తిగారు కార్యక్రమంలో అందరికీ స్వాగతం పలికి సన్మాన సభను నిర్వహించగా, సభలో ముఖ్యఅతిథిగా, ప్రఖ్యాత సాహితీవేత్త, మదరాసు మ్యూజిక్ అకాడమీ పూర్వకార్యదర్శి, నేదునూరి వారికి అత్యంత సన్నిహితులూ అయిన డా. పప్పు వేణుగోపాలరావు గారు పాల్గొనడం విశేషం. అకాడమీ ఉపాధ్యక్షులు డా. పేరాల బాలమురళీకృష్ణ, శ్రీ బి.ఏ. రాజారావు, ఛీఫ్ పాట్రన్ డా. సూరపనేని విజయకుమార్, కార్యదర్శి శ్రీ యమ్మెస్ శ్రీనివాస్, కోశాధికారి శ్రీ వి. చంద్రశేఖర్ మరియు అవార్డు ప్రాయోజకులు డా. ప్రయాగ మురళీమోహన కృష్ణ గారలు సభలో పాల్గొన్నారు. కుమారి కందర్ప శ్రుతి, కుమారి కందర్ప లయ, కుమారి హిమజ మధురమైన ప్రార్థనా గీతమాలపించిన అనంతరం వేదికపైనున్న వారు తమతమ సందేశాలను క్లుప్తంగా అందించారు. శ్రీమతి లలిత చంద్రశేఖర్ ప్రత్యేక ఆసనంపై ఆశీనులయ్యాక అకాడమీ మహిళాసభ్యులు శ్రీమతి పద్మిని శ్రీరంగం మరియు శ్రీమతి యమ్. కె. సునీత గారలు చందన కుంకుమాదులను సమర్పించి పుష్పమాలతో సత్కరించారు. వేదికపైనున్న పెద్దలంతా శ్రీమతి లలితగారికి శాలువ, కర్పూరమాల, గులాబీదండ, జ్ఞాపిక, ప్రఖ్యాపన పత్రాలను అందించగా, స్థానిక సంగీతజ్ఞులు, ఆమె శిష్యులు ఆమెను సత్కరించే అవకాశం అందుకున్నారు. అవార్డుకోసం ఆర్థిక సహాయమందించిన డా. ప్రయాగ మురళీమోహన కృష్ణగారు నగదు బహుమతిని అందించారు. ముఖ్యఅతిథి డా. పప్పు వేణుగోపాలరావుగారు నేదునూరితో తనకు గల అనుబంధాన్ని క్లుప్తంగా వివరించి శ్రోతల కరతాళధ్వనులందుకున్నారు.

తరువాత జరిగిన శ్రీమతి లలిత చంద్రశేఖర్ గారి గాత్రసభ మనోరంజకంగా సాగడమేకాక

ఆమెకు నేదునూరివారిపట్లనున్న గురుభావాన్ని వ్యక్తపరిచింది. లలితరాగంలో స్వీయరచన వర్ణంతో ఆరంభించిన గాయని, రుద్రప్రియ రాగంలో "గణనాయకం", సారంగ రాగంలో "అరుణాచలనాథం", శంకరాభరణరాగంలో "అలరులు కురియగ", నాటకురంజి రాగంలో "పార్వతీకుమారం", భైరవి రాగంలో "ఉపచారము", మోహనరాగంలో "రామానిన్ను నమ్మినా", ధన్యాసి రాగంలో "సంగీతజ్ఞానము", హుసేని రాగంలో "వెనకేదో", అన్న అంశాల అనంతరం ముఖ్యాంశంగా ధర్మవతి రాగంలో "హరిగొలిచియు" కీర్తనను సునాదభరితంగా వినిపించారు శ్రీమతి లలిత. నేదునూరివారు ఒక వివాహవేదికలో దేవులపల్లి వారి రచన "మధూదయంలో మంచిముహూర్తం" అన్న లలితగీతాన్ని అప్పటికప్పుడు భీంప్లాస్ రాగంలో స్వరపరచి పాడినతీరును చెప్పి ఆ గీతాన్ని మనోహరంగా పాడి వినిపించడం విశేషం. ఖమాస్ రాగ జావళి, ఝుంఝూటిరాగంలో భజన్ అనంతరం మంగళంతో సభను ముగించారు గాయని.

వాయులీనంపై సహకారమందించిన డా. యమ్. సత్యనారాయణ శర్మ తనదైన శైలిలో అతితక్కువ సమయంలోనే రాగాలను అలవోకగా పలికిస్తూ, మంచి మనోధర్మంతోకూడిన స్వరకల్పనలతో రసజ్ఞుల మన్ననకు పాత్రులయ్యారు. మృదంగంపై సహకారమందించిన శ్రీ ధన్వాడ ధర్మారావు గారు తన అనుభవాన్ని సున్నితమైన వాద్యంలో కనపరుస్తూ, చక్కనైన ఎడమ కుడి సంధానంతో మోర్సింగ్ పై మంచి సహకారమందించిన శ్రీ జి. వెంకటేశ్ గారితో కలసి తక్కువసమయంలో చెప్పుకోదగిన తనియావర్తనం అందించారు. డా. పేరాలవారి సమీక్ష అనంతరం, అకాడమీ నవంబరులో నిర్వహించబోయే 54వ వార్షికోత్సవ వివరాలు తెలియజేయడంతో ఆనాటి సభ సుసంపన్నమయింది.

వియెస్సెన్మూర్తి
విశాఖ మ్యూజిక్ అకాడమీ

# విశాఖ మ్యూజిక్ అకాడమి-కళాభారతి, విశాఖ

ఆధ్వర్యంలో 23.7.2023 ఆదివారం నాడు వారి స్వంత భవనం కళాభారతి ఆడిటోరియంలో ప్రముఖ హరికథకురాలు శ్రీమతి కాళ్ళ నిర్మల భాగవతారిణి అత్యంత రమణీయంగా, చక్కటి త్యాగరాజ కీర్తనలతో శ్రావ్యంగా గానం చేస్తూ శ్రీ రామ జననం కథను రసవత్తరంగా ఆధ్యాత్మికంగా అన్ని ఘట్టాలను కళ్ళకు కట్టినట్లు బహు రమ్యంగా చెప్పి అందరి మన్ననలను పొందేరు.

వారికి సహకారంగా మృదంగం పై శ్రీ నేరెళ్ల ఫణి కుమార్, వైలిన్ పై శ్రీ దక్షిణామూర్తి (ఇద్దరు బెజవాడ వాస్తవ్యులు) చక్కగా సహకరించి హరి కథను బాగా రక్తి కట్టించేరు.

ముందుగా అధ్యక్షులు శ్రీ మంతెన సత్యనారాయణ రాజు, పైడా కృష్ణ ప్రసాద్, Dr. విజయ కుమార్ శ్రీమతి కాళ్ళ నిర్మల, తదితరులు జ్యోతి ప్రజ్వలన చేశారు.

అధ్యక్షులు మాట్లాడుతూ కళా భారతి నిస్వార్ధంగా లాభాపేక్ష లేకుండా కేవలం కళలను

ప్రోత్సహించి పోషించాలని, విశాఖ వాస్తవ్యులు అందరికి ఈ అవకాశం కల్పించాలని వ్యయమైనా నిష్ఠాతులైన అంతర్జాతీయ స్థాయి కళాకారులను ఆహ్వానించి ప్రవేశం ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు.

కళాకారులను ఘనంగా సత్కరించారు.

చివరిగా శ్రీ సీతారాములకు మంగళహారతి తో కార్యక్రమం సుసంపన్నం అయింది.

శ్రీ MSN Raju, శ్రీ పైడా కృష్ణ ప్రసాద్, Dr. విజయ కుమార్ మోహన దాస్ ,జగన్రావు పాల్గొన్నారు.






# విశాఖ మ్యూజిక్ అకాడమీ ఆగష్టు నెలవారీ కచ్చేరీ

స్థానిక కళాభారతి ఏ.సి. ఆడిటోరియంలో, ఆగష్టు 27వతేదీ ఆదివారం నాడు 'విశాఖ మ్యూజిక్ అకాడమీ' వారి నెలవారీ సంగీత కార్యక్రమంలో భాగంగా చెన్నై శ్రీ S.M. సుభానీ గారి మాండలిన్ వాదనసభ జరిగింది. శ్రీమతి B.V. దుర్గాభవాని (విజయవాడ) వారు వయొలిన్ పైనా, శ్రీ మహదాసు ఏడుకొండలు (విజయనగరం) వారు మృదంగంపైనా, శ్రీ బంకుపల్లి శ్రీనివాస శర్మ (శ్రీకాకుళం) వారు ఘటంపైనా సహకరించారు.

డా.పేరాల కళాకారుల చిరు పరిచయాన్ని నిర్వహించగా, శ్రీమతి మల్యాల సుభద్ర, శ్రీ దుర్గాప్రసాదు లు ఫలప్రసాదం అందించగా సభప్రారంభమైంది.

శ్రీ S.M.సుభానీ మాండలిన్ వాదనసభ ప్రారంభం, "కదనకుతూహల" రాగ వర్ణంతో ఆరంభమైంది. ఇందులో శ్రీ మహాగణపతిం (అఠాణా) దుడుకుగల (గౌళ), తెలిసి రామచింతన (పూర్ణచంద్రిక), మారుబల్కకున్నా వదేమిరా (శ్రీరంజని), బ్రోవభారమా(బహుదారి), మారవైరి రమణీ (నాసాకాభూషణి), అటు కారాదని బల్క (మనోరంజని), మొదలగు అంశాలు చోటు చేసుకున్నాయి. సభలో శ్రీ S.M.సుభాని తండ్రిగారు త్రోవగుంట శ్రీ షేక్ కశ్మూర్ మస్తాన్ సాహెబ్ (ప్రముఖ నాదస్వర విద్వాంసులు, ఒంగోలు) వారు ముందు వరుసలో కూర్చొని, ఆద్యంతం తాళసహకారం అందిస్తూ, కుమారుడి మాండలిన్ వాదనా కౌశలాన్ని అనుభవించడం 'పుత్రోత్సాహము తండ్రికి' అన్నపద్యం గుర్తుచేసింది. మాండలిన్ వంటి వాద్యానికి మరొక తంత్రీవాద్యం వయొలిన్ సహకారం అందించడంలో దీటుగా

స్పందించారు శ్రీమతి B.V. దుర్గాభవాని. శ్రీ M. ఏడుకొండలు మృదంగం పైనా, శ్రీ B. శ్రీనివాసశర్మ ఘటంపైనా సహకరించి కచ్చేరీ రక్తికి దోహదం చేశారు. వారిరువురి "తని" పనితనం సభ హర్షధ్వానాలనందుకుంది సభా నిర్వహణలో అకాడమి కార్యదర్శి శ్రీ M.S. శ్రీనివాస్, కోశాధికారి శ్రీ V. చంద్రశేఖర్, సభ్యులు శ్రీ M.జ్వాలాప్రసాద్, తదితరులు ఆద్యంతం పాలు పంచుకున్నారు. డా. పేరాల సమీక్ష, వందనసమర్పణలతో సభ సుసంపన్నం అయింది.

**డా. పేరాల బాలమురళీకృష్ణ**





రెవిన్యూ బోర్డ్ కాలని, హైదరాబాద్ గణపతి నవరాత్రి ఉత్సవాల లో
కూచిపూడి నృత్యప్రదర్శన జి. జాన్విత, కుమారి వెంకటరమణి.



**18-10-2023 వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం, తెనాలి లో దసరా నవరాత్రి సందర్భముగా ఏర్పాటు చేయబడిన కూచిపూడి సిస్టర్స్ శ్రీమతి పావని & పవిత్ర, విజయవాడ వారి సంగీత విభావరి**

**12.8.2023 న ఖమ్మంలో జరిగిన సంగీత కచేరి**



**శ్రీ లొల్ల వెంకట సూర్య ప్రసాద్- వీణ;**
**శ్రీ ఏడిద భీమశంకర్-వరంగల్- మృదంగం**

# సంగీత స్రవంతి, కాకినాడ.

ఈనెలవారిసంగీతసభ ఆధ్వర్యంలో చాలరోజుల తర్వాత పునః ప్రారంభం చేస్తూ 15.7.2023 శనివారం రెండు సంగీత కార్యక్రమాలను నిర్వహించింది. మొదటగా విదుషి శ్రీమతి పుష్పారామమోహనరావు శిష్యురాలైన కుమారి రావుల దేవీ శ్రీప్రియ వీణా వాయిద్య కచేరీ ప్రతిభావంతంగా సాగింది. శ్రీ కె.అనిల్ కుమార్ మృదంగంపై చక్కని సహకారం అందించారు.

రెండవ ప్రధాన సభలో విద్వాన్ శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు గాత్ర సంగీత సభ అలరించింది. సర్వశ్రీ చావలి శ్రీనివాస్; చావలి కృష్ణమోహన్ సహకారం అందించారు. శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి కళాకారుల పరిచయం చేశారు. గానకళ సంగీతమాసపత్రిక సంపాదకులు శ్రీ మునుగంటి వెంకట్రావు కళాకారులను సత్కరించారు.

శ్రీమతులు డా.ఎస్.జగదీశ్వరి; ఎ. పుష్పా రామమోహనరావు; పెద్దాడ సూర్యకుమారి; శ్రీ జగన్నాధుని చందు కార్యవర్గ సభ్యులు.







# త్యాగరాజ సేవాసమితి(రి)కాకినాడ

## (స్థానిక కళాకారుల సంగీత వేదిక.)

పై సంస్థ ఆధ్వర్యాన ది.31.8.2023 సాయంకాలం 5.30 గంటలనుండి కాకినాడ శివారు పెనుగుదురు గ్రామ శివాలయ ప్రాంగణంలో సేవాసమితి నిర్వహణలో ప్రముఖ వేణుగాన విద్వాంసులు స్వర్గీయ భైరవభట్ల సుబ్బారావు 14వ వర్ధంతి సందర్భంగా సంస్మరణ కార్యక్రమం జరుగును.

సమర్పకులు : వేణుగాన విద్వాంసులు శ్రీ భైరవభట్ల సుబ్రహ్మణ్య శర్మ –పెనుగుదురు.

ఇందు పాల్గొన్న కళాకారులు : శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి, శ్రీ నగేష్ బాబు–వీణ, ప్రభల రాజేశ్వరి, చావలి సూర్యకుమారి, జి.అరుణ, శ్రీ భైరవభట్ల సుబ్రహ్మణ్య శర్మ మరియు శిష్య బృందం వేణుగాన కచేరి నిర్వహించారు.

వైలన్ సహకారం : కొక్కొండ సూర్య సుబ్రహ్మణ్యం; మృదంగ, ఘట సహకారం, శ్రీ కె.సూరిబాబు, శ్రీ ఎ. అనిల్ కుమార్.

# గాయత్రి మహిళా సంగీత సన్మండలి - గుంటూరు.

ఆధ్వర్యంలో ది.12.8.2023 సాయంత్రం స్థానిక అన్నమయ్య కళావేదిక, బృందావన్ గార్డెన్స్ నందు విదుషి శ్రీమతి ఈమని లలితాకృష్ణ, హైదరాబాద్ వారికి గాయత్రీ సంగీత విద్వన్మణి బిరుదు సత్కార సభా కార్యక్రమం డా.సి.హెచ్. సుజాత (రేడియాలజిస్ట్) జ్యోతిప్రజ్వలన తో ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా శ్రీ వి.విద్యా సాగర్ (చైర్మన్ వి.వి.ఐ.టి విద్యా సంస్థలు), ఆత్మీయ అతిథి గా శ్రీమతి కలవల శ్రీలక్ష్మి రమేష్ (యు.కె) పాల్గొన్నారు.




శ్రీమతి యమ్.విజయలక్ష్మి, డైరక్టర్–మ్యూజిక్ & డాన్స్ అకాడమీ, ఆంధ్రప్రదేశ్ పాల్గొని బిరుదప్రదానం చేశారు. అనంతరం ఈమని లలితాకృష్ణ గోటు వాద్యకచేరీ 'వల్లభనాయకస్య', రాగరత్నమాలికచే, నిన్నే నమ్మితినయ్య, పరమపావన రామ, శ్రీ లాల్గుడి జయరామన్ రేవతిరాగ తిల్లానతో కచేరి జయప్రదం అయింది. సర్వశ్రీ పెరవలి నందకుమార్, కల్లూరు శ్రీనివాస్, సరస్వతుల హనుమంతరావు వైలన్, మృదంగ, ఘట సహకారాలు రక్తివంతంగా అందించారు. కార్యక్రమాన్ని సన్మండలి కార్యదర్శిని శ్రీమతి ఎమ్. వై.శేషురాణి, మంగాదేవి, డా.రాజరాజేశ్వరి, పాటిబండ లలిత గారలు పర్యవేక్షించారు.

**- శ్రీమతి మాధవపెద్ది మీనాక్షి.**





**శ్రీగాయత్రీ మహిళాసంగీతసన్మండలి, గుంటూరునిర్వహణలో**
**"స్వరరాగావధానం" నిర్వహించిన**
**శ్రీ గరికిపాటి వెంకట ప్రభాకర్ వారికి సత్కార దృశ్యం.**

# శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం, గుంటూరు.

శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం, గుంటూరు వారి 45వ వార్షిక సంగీత వాగ్గేయకార వుత్సవాలు 2023 అక్టోబరు 15,16,17తేదీలలో గుంటూరు లోని వారి స్వంత సభాభవనంలో జరిగాయి.

మొదటిరోజు చెన్నై నివాసి శ్రీమతి భమిడిపాటి లలితామాధవ్ గాత్ర సంగీత సభలో హిందోళ వర్ణం, సిద్ధివినాయకం, త్యాగరాజ యోగవైభవం, నినువినాగతి – పూర్వీకల్యాణి, మోహనకృష్ణ, కరుణజూడవమ్మ – ప్రధానాంశం చోటు చేసుకొన్నాయి. ప్రతిభావంతమైన కచేరీ రక్తిగా సాగింది. కుమారి అంబటిపూడి కామాక్షి; కార్తికేయ ఆదినారాయణ సహకారాలు ప్రోత్సాహ కరంగావున్నాయి.



మొదట డా.సాయికుమార్ పసుపుల, నాట్యాచార్య కాజ వెంకట సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతిప్రజ్వలనంతో కార్యక్రమాలను శుభారంభం చేశారు. కార్యదర్శి శ్రీ నేతి విశ్వేశ్వరరావు వార్షిక నివేదిక సమర్పించి కళాకారుల పరిచయం చేశారు.

రెండవ రోజు సభలో శ్రీమతి ప్రణతి గానాపురం గాత్రకచేరీలో నవరాగ మాలికా వర్ణంరేరేమానస– నాట–చెంగల్వరాయ శాస్త్రి;చేతశ్రీ;పాలింపరావదే మి;సుందరి నీదివ్య స్వరూపము; నీపదములే; నిన్నే నమ్మినాను అంశాలు వన్నెకెక్కాయి.




మూడవరోజు చెన్నై విద్వాంసుడు శ్రీ పాల్ఘాట్ రాంప్రసాద్ శుభపంతువరాళి అంశం ఎవరున్నారు; సుందరి నిను వర్ణింప; పామరజన పాలిని; అంబజగదంబ–గంభీరనాట; ఏమని నే నీమహిమ అంశాలతో ఆకట్టుకున్నారు.



మూడురోజుల కార్యక్రమాలను యూట్యూబ్లో పదిలపరచి శాశ్వతత్వం కల్పించారు. కమిటీ సభ్యులందరి సహకారంతో వదాన్యుల ఆదరంతో దిగ్విజయంగా ముగిశాయి.

**- గిరిజా శంకర్.**

# శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం, గుంటూరు




శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం, గుంటూరులో 23.7.23న 'త్యాగరాజ రచనా సౌందర్యం' అంశంపై శ్రీ ఆలమూరు విజయభాస్కర్ సోదాహరణ ప్రసంగం. శ్రీమతి ఆలమూరు రాధాకుమారి గానం; కుమారి పి.ఎల్. జయతి వైలన్; శ్రీ సి.హెచ్. సూర్య మృదంగం.

27.7.23న శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం, గుంటూరులో శ్రీ ఉప్పలపు శ్రీనివాస్ మాండలిన్ కచేరి. శ్రీ పెరవలి నందకుమార్ –వైలన్; శ్రీ బి. సురేష్ బాబు–మృదంగం; శ్రీ ఎమ్. హరిబాబు–ఘటం సహకారాలు.







10.9.2023 న గుంటూరు శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో పద్మవిభూషణ్ శ్రీమంగళంపల్లి బాలమురళికృష్ణ సంస్మరణ కార్యక్రమంలో బాలమురళీగారి రచనలు గానంచేసిన శ్రీ గరికపాటి వెంకట ప్రభాకర్, శ్రీ పి. నందకుమార్–వైలన్; శ్రీ బి. సురేష్ బాబు మృదంగ సహకారం.

05.09.2023 ప్రఖ్యాత వయోలిన్ విద్వాంసులు శ్రీ ద్వారం దుర్గాప్రసాదరావు గారు వారి తండ్రి గారు శ్రీ ద్వారం నరసింగరావు నాయుడు గారి జయంతిని పురస్కరించుకుని విజయనగరం రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడెమీలో 'ద్వారమ్స్' లైబ్రరీ ని సమర్పించి ప్రారంభించారు. అకాడెమీ ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక రవి, ముఖ్యపోషకులు డాక్టర్ డి. వి.శ్రీకాంత్, సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు...



# 13.9.2023 న తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో “శ్రీవేంకటేశ్వర పదములు” పుస్తకావిష్కరిణ దృశ్యం







10.9.2023 న శృంగేరీ శంకర మఠం లో సంగీత విదుషి డా॥ శేషులతా విశ్వనాధ్ గారు శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి భజనలపై నిర్వహించిన వర్క్ షాప్ చాలా బాగా జరిగింది. ఎంతో మంచి సంగీత, ధార్మిక సమాచారంతో విద్యాత్మకంగా శేషులతగారు అందించిన అంశాలు చాలా విలువైనవి.




గాయత్రి మహిళ సంగీత సన్మండలి, గుంటూరు కార్యదర్శిని శ్రీమతి ఎం.వై. శేషురాణి ఆధ్వర్యంలో నాదనీరాజనం కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

# సంగీత సేవారత్న శ్రీ మోదుమూడి సుదాకర్ షష్ఠ్యబ్ది సమ్మాన మహోత్సవములో వారి శిష్యుల బృందగానం




# శ్రీ కచ్ఛపీ కళాక్షేత్రం మరియు ఆర్జీయూకేటీ శ్రీకాకుళం

శ్రీ కచ్ఛపీ కళాక్షేత్రం మరియు ఆర్జీయూకేటీ శ్రీకాకుళం ఆధ్వర్యంలో భారతరత్న ఎంఎస్ సుబ్బలక్ష్మి గారి జయంతి సందర్భంగా ఆర్జీయూకేటీ వేదికగా 30-09-2023 న ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రపంచ స్థాయి మృదంగ సంగీత విద్వాంసులు ఆకాశవాణి విశాఖపట్నం విశ్రాంత నిలయ విద్వాంసులు డాక్టర్ వంకాయల వెంకటరమణమూర్తి గారికి 'మృదంగనాద శిరోమణి' అను బిరుదుతో మరియు ఎమ్మెస్ సుబ్బలక్ష్మి గౌరవ సంగీత పురస్కారం పెద్దలు ఆర్జీయూకేటీ డైరెక్టర్ శ్రీ పెద్దాడ జగదీశ్వర రావు, ఓ ఎస్ డి సుధాకర్ బాబు, సంప్రదాయం డైరెక్టర్ స్వాతి సోమనాథ్, కచ్ఛపి గౌరవ అధ్యక్షులు పేడాడ వెంకట ప్రతాప్, కళాక్షేత్రం సెక్రెటరీ బంకుపల్లి దుర్గా శ్రీనివాస్ శర్మ చేతుల మీదుగా అందించారు. శ్రీ వంకాయల వెంకటరమణ మూర్తి దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం 'నాదాలయం' అను వాయిద్య ప్రక్రియతో ఆర్జికేటి పిల్లల్ని సంగీతంతో ఆనందింపజేశారు. ఈ సందర్భంగా ఆర్జీయూకేటీ డైరెక్టర్ పెద్దాడ జగదీశ్వర్ రావు గారు మాట్లాడుతూ చదువుతోపాటు ఇలాంటి సంప్రదాయ సంగీత కళలు నేర్చుకోవడం వల్ల వినడం వల్ల, ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల, మానసిక, శారీరకంగా ఆనందం కలుగుతుందని, ఉన్నత చదువులకు ఈ సంగీత కళ దోహదపడుతుందని, ఒక చక్కని నడవడిక కలుగుతుందని ఇలాంటి కళలను పోషిస్తున్న, సేవలందిస్తున్న కచ్ఛపి కళాక్షేత్రం వారిని ప్రశంసించారు.

# 16.9.2023 న భక్తరామదాసుప్రభుత్వసంగీతనృత్యకళాశాల, సికింద్రాబాద్ లో విదుషి ఎమ్.ఎస్.సుబ్బులక్ష్మి 107వ జయంతి ఉత్సవ విశేషాలు.













శ్రీ బలాజ్ విరాగ్,
హంగెరి–శ్రీ ప్రకాష్ విద్యాసంస్థ
కాకినాడ వారి 47వ సంస్థాపన
ఉత్సవాలలో
పఖ్వాజ్ వాయిద్యంపై
సోదాహరణ కార్యక్రమం.



23.10.23 న వెంకటేశ్వర స్వామి
దేవస్థానం, దేవరపల్లి లో విదుషి
శ్రీమతి కేశిరాజు శారద మరియు
శిష్యబృందం సంగీత నాదార్చన
శ్రీ కె.టి. సుబ్బరాయన్–వయోలిన్,
శ్రీ కె. సాయికృష్ణ–మృదంగం

Visit us at : www.visakhamusicacademy.org
e-mail : vma_vizag@yahoo.co.in
: 94401 32213
94405 92636

# VISAKHA MUSIC ACADEMY
# విశాఖ మ్యూజిక్ అకాడమి (Regd.)

## 54th Annual Festival of Music & Dance


At Kala Bharathi (A.C.) Auditorium, Pithapuram Colony, Visakhapatnam.

From **25-11-2023 to 30-11-2023** (6 Days)

**PROGRAMME**


Sri S. Saketharaman


Smt. Nirmala Rajasekhar
Sri Chetan Joshi


Smt. M. Jalajakshi


Sri U. Rajesh


Smt. Amrutha Venkatesh


Prof. Anuradha Jonnalagadda

**25-11-23 Saturday**

6.15 p.m. **Inauguration of the Festival**

6:30 p.m.

| | | | |
|---|---|---|---|
| Sri S. Saketharaman | (Chennai) | ... | Vocal |
| Sri MSN Murthy | (Visakhapatnam) | ... | Violin |
| Dr. V.V Ramana Murthy | (Visakhapatnam) | ... | Mridangam |
| Sri M. Hari Babu | (Guntur) | ... | Ghatam |

**26-11-23 Sunday**

10:00 a.m.

Reliving the magic of Balantrapu Rajanikanta Rao's Music and Lyrical Compositions
మధురయామిని మానస వీధిలో - రజని సంగీత సాహిత్య ఈషద్దర్శనం
Smt. Sreemati Ramnath and Ms. Shreya (Chennai) ... Musical Lecture Treat
(Venue : Sri Sankara Mattam, Dwaraka nagar)

6:30 p.m.

| | | | |
|---|---|---|---|
| Smt. Nirmala Rajasekhar | (Chennai) | ... | Veena } Jugalbandi |
| Sri Chetan Joshi | (Delhi) | ... | Venu } Jugalbandi |
| Sri Thanjavur Murugabhoopathi | (Chennai) | ... | Mridangam |
| Sri D. Chandrajith | (Chennai) | ... | Tabla |

**27-11-23 Monday 6:15 p.m.**

Conferment of Academy's Title
Sangeeta Kala Saagara on Vidushi Mutnuru Jalajakshi

| | | | |
|---|---|---|---|
| Smt. M. Jalajakshi | (Visakhapatnam) | ... | Vocal |
| Smt. Lavanya Rupakula | (Bengaluru) | ... | Vocal Support |
| Sri M.S.N Murthy | (Visakhapatnam) | ... | Violin |
| Sri K. Sadguru Charan | (Vijayawada) | ... | Mridangam |
| Sri S. Hanumantha Rao | (TP Gudem) | ... | Ghatam |

**28-11-23 Tuesday 6:30 p.m.**

| | | | |
|---|---|---|---|
| Sri U. Rajesh | (Chennai) | ... | Mandolin |
| Sri V.V. Srinivasa Rao | (Chennai) | ... | Violin |
| Dr. Patri Satish Kumar | (Chennai) | ... | Mridangam |
| Dr. S. Karthick | (Chennai) | ... | Ghatam |

**29-11-23 Wednesday 6:30 p.m.**

| | | | |
|---|---|---|---|
| Smt. Amrutha Venkatesh | (Chennai) | ... | Vocal |
| Sri L. Ramakrishnan | (Chennai) | ... | Violin |
| Sri S.J. Arjun Ganesh | (Chennai) | ... | Mridangam |

**30-11-23 Thursday**

6.30 p.m. **Annual Awards Presentation**

6:45 p.m. **Solo Dances & Mahakali - Dance Ballet** ... Kuchipudi
presented by Art India Foundation, Hyderabad
Concept, Research & Choreography
**Prof. Anuradha Jonnalagadda**
Music, & Nattuvangam
**Sri Dandibhotla Srinivasa Venkata Sastry**

* Please enroll as Patrons / Life Members of the Academy.
* Donations are exempt from Income Tax under section 80 - G of the Act.

| | | | |
|---|---|---|---|
| Dr. S. Vijaya Kumar<br>Chief Patron | S.V. Rangarajan<br>President | M.S. Srinivas<br>Secretary | V. Chandra Sekhar<br>Treasurer |
| B.A. Raja Rao<br>Vice President | Dr. P. Balamurali Krishna<br>Vice President | T. Krishna Rao<br>Jt. Secretary | A. Bhujanga Rao<br>Jt. Secretary |

**ADMISSION IS OPEN TO ALL**

RATNA @ 9490990466

# శ్రీరామ సమాజం కాకినాడ వారి 129వ సంగీత హరికథా మహోత్సవాలు



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న
శ్రీమతి ఎస్.వి. సీత, డా. ఎం. భారత లక్ష్మి



సంగీత సేవారత్న స్వర్గీయ శ్రీ మునుగంటి శ్రీరామ మూర్తిగారికి
నివాళలర్పిస్తున్న ముఖ్య అతిథులు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న
శ్రీ వంకాయల వెంకటరమణ మూర్తి, శ్రీమతి సుభాషిణి



శ్రీరామ సమాజ 129వ సంగీత హరికథా మహోత్సవాలకు
ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీ మల్లాది నారాయణ శర్మ,
శ్రీ వంకాలయ వెంకటరమణమూర్తి, సమాజ సభ్యులు



లలిత సంగీత విభావరి నిర్వహించిన గాయకులు శ్రీ అంగాడి
శివప్రసాద్ ను అభినందిస్తున్న విద్వాన్ శ్రీ కె.వి. బ్రహ్మానందం



గుంటూరులో శ్రీ భూసురపల్లి సంగీత పురస్కారం అనంతరం
శ్రీ ద్వారం దుర్గాప్రసాద్ రావు వయొలిన్ సభ, శ్రీ కె. యోగీష్ మృదంగం




విశాఖ మ్యూజిక్ అకాడమి, విశాఖ లో
శ్రీమతి వసుధారవి గాత్ర సంగీత సభ




విశాఖ మ్యూజిక్ అకాడమి, విశాఖ లో
శ్రీమతి లలితా చంద్రశేఖర్ గాత్ర సంగీత సభ

Editor & Publisher : Ganakala, M.Venkatarao
30-1-29, Rangayyanaidu St, Kakinada - 1, Cell, 9441488721